RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి | సంపుటి : 2 సంచిక : 59 | శనివారం, మార్చి 30, 2024 | పేజీలు : 4

### పోలీస్ కస్టడీకి భుజంగరావు, తిరుపతన్న

హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక నిందితులైన అదనపు ఎస్పీలు భుజంగరావు, తిరుపతన్నలను కస్టడీలోకి తీసుకునేందుకు పోలీసులకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈమేరకు ఏప్రిల్ 2వరకూ వీరిద్దరినీ పోలీసులు కస్టడీలోకి తీసుకుని విచారణ జరపనున్నారు. ఇందులో భాగంగా భుజంగరావు, తిరుపతన్నలకు వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటికే డిఎస్పీ ప్రణీత్ రావు, భుజంగరావు, తిరుపతన్న అరెస్ట్ కాగా, వీరిచ్చిన సమాచారం మేరకు హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ డీసీపీగా పనిచేసిన రాధాకిషన్ ను, ఎస్ఐబీలో ఇన్ స్పెక్టర్ గా పనిచేసిన గట్టుమల్లును గురువారం అరెస్ట్ చేశారు. పోలీస్ కస్టడీలో భుజంగరావు, తిరుపతన్నలను విచారించేటప్పుడు ఆడియో, వీడియో రికార్డింగ్ చేయాలని కోర్టు ఆదేశించింది.

## శనివారం, ఆదివారం కాంగ్రెస్ దేశవ్యాప్త నిరసనలు



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు ఆదాయం పన్ను శాఖ(ఐటి) కాంగ్రెస్‌కు రూ. 1,800 మేర పన్ను చెల్లించాలని ఆదేశిస్తూ నోటీసులు జారీచేయడాన్ని ప్రజాస్వామ్యంపై తీవ్రమైన దాడిగా, పన్ను ఉగ్రవాదంగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణించింది. దీనికి వ్యతిరేకంగా మార్చి 30, 31 తేదీలలో (శనివారం, ఆదివారం) దేశవ్యాప్తంగా నిరసలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ శుక్రవారం ప్రకటించింది. రూ. 1,823.08 కోట్లు చెల్లించాలంటూ ఐటి శాఖ నుంచి తమకు తాజా నోటీసులు అందాయని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కెసి వేణు గోపాల్ శుక్రవారం ఢిల్లీలో వెల్లడించారు. దీనికి నిరసనగా దేశవ్యాప్తంగా శనివారం, ఆదివారం అన్ని రాష్ట్ర రాజధానులు, జిల్లా ప్రధాన కార్యాలయాలలో భారీ ప్రదర్శనలు నిర్వహించాలని అన్ని ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి)లకు ఆయన పిలుపునిచ్చారు. ఈ నిరసన ప్రదర్శనలలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు పాల్గొనాలని ఆయన కోరారు. భారత దేశ ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీయడానికి బిజెపి ఒక పథకం ప్రకారం పనిచేస్తోందని పిసిసి అధ్యక్షులు, సిఎల్‌పి నాయకులు, ఎఐసిసి ప్రధాన కార్యదర్శులు, ఇన్‌చార్జులు, అనుబంధ సంఘాల అధ్యక్షులకు రాసిన లేఖలో వేణుగోపాల్ పేర్కొన్నారు. అన్ని నియోజకవర్గాలలో పార్టీ అభ్యర్థులు, అన్ని జిల్లాలలో జిల్లా కాంగ్రెస్ కమిటీలు నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని ఆయన కోరారు.

## రాహుల్ సరికొత్త ‘గ్యారంటీ’

**న్యూఢిల్లీ మార్చి, 29 :** కేంద్రంలో ‘ప్రభుత్వం మారగానే &’ ప్రజాస్వామ్యం విధ్వంసకులపై కాంగ్రెస్ పార్టీ తీవ్ర చర్య తీసుకుంటుందని పార్టీ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ శుక్రవారం వాగ్దానం చేశారు. ఇది తన ‘గ్యారంటీ’ అని ఆయన ప్రకటించారు. పార్టీ రూ. 1800 కోట్ల మేరకు ఆదాయపు పన్ను (ఐటి) నోటీస్ అందుకున్న అనంతరం రాహుల్ ఆ వాగ్దానం చేశారు. ఐటి నోటీస్‌ను ‘పన్ను ఉగ్రవాదం’గా పార్టీ అభివర్ణించింది. ఐటి శాఖ తాజా పన్ను నోటీస్ 2017-18 నుంచి 2020u21 వరకు మదింపు సంవత్సాలకు సంబంధించినది. దానిలో జరిమానా, వడ్డీ కూడా చేరి ఉన్నాయి. ‘ప్రభుత్వం మారినప్పుడు ప్రజాస్వామ్యాన్ని ధ్వంసం చేస్తున్నవారిపై కచ్చితంగా చర్య ఉంటుంది. ఎవ్వరూ మళ్లీ ఇటువంటిది చేసేందుకు ధైర్యం చేయలేని రీతిలో చర్య ఉంటుంది. ఇది నా గ్యారంటీ’ అని రాహుల్ ‘ఎక్స్’ పోస్ట్‌లో తెలిపారు. ఐటి అధికారులు రూ. 200 కోట్ల జరిమానా విధించి, పార్టీ నిధులను స్తంభింపచేసిన తరువాత కాంగ్రెస్ ఇప్పటికే నిధుల కొరత ఎదుర్కొంటున్నది.

పార్టీకి హైకోర్టు నుంచి ఎటువంటి ఉపశమనమూ లభించలేదు. లోక్‌సభ ఎన్నికలకు సరిగ్గా కొన్ని వారాల ముందు కాంగ్రెస్ ఈ విషయమై సుప్రీం కోర్టును ఆశ్రయించే అవకాశం ఉంది. ఐటి వంటి కేంద్ర శాఖలు బిజెపి ప్రేరణతో పని చేస్తున్నాయని రాహుల్ ఆరోపించారు. కాగా, పన్ను డిమాండ్ల రద్దుకు గాను సుదీర్ఘ న్యాయ




పోరాటానికి కాంగ్రెస్ సమాయత్తం అవుతోంది. బిజెపికి గత కొన్ని సంవత్సరాలలో వేలాది మంది నుంచి విరాళాలు అందాయని, వారి ఆదాయపు పన్నును కూడా లెక్కించవలసి ఉంటుందని కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ అన్నారు. బిజెపి కూడా ఆదాయపు పన్ను చట్టాలను బాగా ఉల్లంఘించిందని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ విలేకరులతో చెప్పారు. బిజెపికి రూ. 4617.58 కోట్ల మేరకుపన్ను డిమాండ్ జారీ చేయాలని ఐటి శాఖకు రమేష్ విజ్ఞప్తి చేశారు.

## బిజెపి ‘ట్యాక్స్ టెర్రరిజం’



న్యూఢిల్లీ: కాంగ్రెస్ కోశాధికారి అజయ్ మాకెన్ బిజెపిపై దుమ్మెత్తి పోశారు. ఆ పార్టీ ఆర్థిక వివరాలు పరీక్షించేట్టయితే ఆ పార్టీపై రూ. 4600 కోట్ల పెనాల్టీని ఐటి శాఖ వేయాల్సి ఉంటుందన్నారు. కాంగ్రెస్ కు రూ. 1823.08 కోట్ల మేరకు నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఐటి నోటీసు కాంగ్రెస్ విషయంలో ముందస్తుగానే నిర్ణయించుకున్నదని, బిజెపి విషయంలో మాత్రం ఆదాయపు పన్ను శాఖ ‘నిష్క్రియ’గా ఉన్నదన్నారు.

## 4 లోక్‌సభ 9 అసెంబ్లీ స్థానాల అభ్యర్థులను ప్రకటించిన ఏపి టిడిపి



అమరావతి: ఏపీ అసెంబ్లీ ఎన్నికలు, కేంద్ర లోక్ సభ ఎన్నికల్లో పోటీ చేసే టిడిపి అభ్యర్థుల మరో జాబితాను ఆ పార్టీ తాజాగా విడుదల చేసింది. తెలుగుదేశం పార్టీ నుంచి 9 అసెంబ్లీ, 4 లోక్‌సభ స్థానాల్లో పోటీ చేసే అభ్యర్థులను ప్రకటించింది. లోక్‌సభ అభ్యర్థుల ఇలా ఉన్నారు. విజయనగరం- నుండి కలిశెట్టి అప్పలనాయుడు, ఒంగోలు నుండి -మాగుంట శ్రీనివాసులు రెడ్డి, కడప నుండి -భూపేష్ రెడ్డి, అనంతపురం- నుండి అంబికా లక్ష్మీనారాయణలు పోటీ చేయనున్నట్లు టిడిడి ప్రకటించింది. అలాగే ఏపి అసెంబ్లీ అభ్యర్థుల్లో చీపురుపల్లి- నుండి కళా వెంకట్రావు, భీమిలి- నుండి గంటా శ్రీనివాసరావు, పాడేరు నుండి -వెంకటరమేష్ నాయుడు, దర్శి నుండి -గొట్టిపాటి లక్ష్మి, రాజంపేట నుండి - సుగవాసి సుబ్రహ్మణ్యం, ఆలూరు- నుండి వీరభద్రగౌడ్, గుంతకల్లు నుండి - గుమ్మనూరు జయరామ్, అనంతపురం అర్బన్- నుండి దగ్గుబాటి వెంకటేశ్వర ప్రసాద్, కదిరి- నుండి కందికుంట వెంకట ప్రసాద్‌ను ప్రకటించారు.

### మహిళపై కాంగ్రెస్ నేతల చౌకబారు వ్యాఖ్యలు...

## కంగనా రనౌత్ మండిపాటు


సిమ్లా : లోక్‌సభ ఎన్నికల్లో హిమాచల్ ప్రదేశ్‌లోని మండి నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలో దిగిన బాలీవుడ్ నటి కంగనా రనౌత్ కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా విమర్శలు గుప్పించారు. మండి నుంచి తన నామినేషన్‌ను కాంగ్రెస్ జీర్ణించుకోవడం లేదని కంగనా రనౌత్ అన్నారు. కాంగ్రెస్ నేతలు చిల్లర రాజకీయాలు చేయడం ప్రారంభించారు..వారి నేత రాహుల్ గాంధీ హిందువుల్లో శక్తిని ధ్వంసం చేయడం గురించి మాట్లాడతారని ఆమె ఎద్దేవా చేశారు. ఆ పార్టీ ప్రతినిధి మండి మహిళలపై దిగజారుడు వ్యాఖ్యలు చేశారని కంగనా రనౌత్ దుయ్యబట్టారు. మండికి రిషి మాధవ్ పేరు పెట్టారని, ఋషి పరాశరుడు తపస్సులో కూర్చున్న ప్రదేశం మండి అని అంతటి పవిత్ర ప్రదేశం ఈ ప్రాంతమని కంగనా పేర్కొన్నారు. మండిలో ఏటా మహాశివరాత్రి నాడు అతిపెద్ద మేళా నిర్వహిస్తారని, అలాంటి ప్రాంత మహిళలపై కాంగ్రెస్ నేతలు అమర్యాదకరంగా మాట్లాడుతున్నారని ఆమె




మండిపడ్డారు. చౌకబారు నేతల నుంచి ఇంతకన్నా మనం ఏం ఆశించగలమని బాలీవుడ్ క్వీన్ ప్రశ్నించారు.

## ‘కేజ్రీవాల్ కో ఆశీర్వాద్’

### వాట్సాప్ ప్రచారాన్ని ఆరంభించిన కేజ్రీవాల్ భార్య



న్యూఢిల్లీ: ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ కస్టడీని స్థానిక కోర్టు ఏప్రిల్ 1 వరకు పొడగించిన నేపథ్యంలో, ఆయన సతీమణి సునీతా కేజ్రీవాల్ వాట్సాప్ ప్రచారం ‘కేజ్రీవాల్ కో ఆశీర్వాద్’ను ఆరంభించారు. ‘ మేము ఈ ప్రచారాన్ని నేటి నుంచి ఆరంభించాము. మీరు ఈ నంబరుపై కేజ్రీవాల్ కు ఆశీసులు, ప్రార్థనలు పంపండి. మీకు తోచిన మెసేజీలు కూడా పంపండి’ అని సునీతా కేజ్రీవాల్ పేర్కొన్నారు. ఆమె తెలిపిన WhatsApp number — 8297324624. ఇదిలావుండగా మద్యం కుంభకోణంలో ఈడి ఇప్పటి వరకు 250 దాడులు నిర్వహించిందని, కానీ ఒక్క పైసా కూడా పట్టుకోలేదని కేజ్రీవాల్ అన్నారు. మా ఇంటికి చాలా మంది బ్యూరోక్రట్లు వచ్చిపోతుంటారు. నా పై వచ్చిన నాలుగు స్టేట్ మెంట్లు తప్పుడివి. ఓ సిట్టింగ్ సిఎం ను అరెస్టు చేయడానికి ఈ స్టేట్ మెంట్లు సరిపోతాయా? అప్రూవర్లుగా మారిన వారిచేత వారి స్టేట్ మెంట్లు మార్చుకోమని బలవంతపెడుతున్నారు కూడా.

ఈడి ఉద్దేశ్యం ‘ఆమ్ ఆద్మీ పార్టీ’ ని అణచివేయడమే. అసలైన లిక్కర్ స్కామ్ ఈడి పరిశోధన అనంతరమే మొదలయిందని కేజ్రీవాల్ ఆరోపించారు. ఇదిలావుండగా ఇండియా కూటమి మార్చి 31న ఢిల్లీలో కేజ్రీవాల్ అరెస్టుకు వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించబోతున్నది.

## సీఎం రేవంత్ రెడ్డితో కేశవరావు భేటీ

**హైదరాబాద్ మార్చి, 29 :** కాంగ్రెస్ పార్టీలో చేరాలని నిర్ణయించుకున్న బీఆర్ఎస్ రాజ్యసభ ఎంపీ కె.కేశవరావు శుక్రవారం ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఎంపీ తన కుమార్తె, మేయర్ గద్వాల్ విజయలక్ష్మితో కలిసి శనివారం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. 30 నిమిషాల పాటు ముఖ్యమంత్రి, ఎంపీలు రాష్ట్రంలోని ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, తదుపరి లోక్‌సభ ఎన్నికలతో సహా విభిన్న అంశాలపై చర్చించారు. కేశవరావు గతంలో కాంగ్రెస్ పార్టీలో ఉండి 2014లో రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బీఆర్ఎస్‌లో చేరారు.



## టీడీపీలో చేరిన టాలీవుడ్ హీరో నిఖిల్



అమరావతి: దేశవ్యాప్తంగా ఎన్నికలు సమీపిస్తుండడంతో రాజకీయాలు రసవత్తరంగా మారుతున్నాయి. ఇప్పటికే పలువురు నేతలు ఒక పార్టీ నుండి మరొక పార్టీలోకి జంప్ అవుతుండగా, మరికొందరు కొత్తగా పార్టీలోకి వస్తున్నారు. తాజాగా టాలీవుడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ తెలుగుదేశం పార్టీలో చేరారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి

మెదక్ ప్రతినిధి: తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిని నర్సాపూర్ మాజీ ఎమ్మెల్యే మదన్ రెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని సీఎం నివాసంలో కలిశారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంత రావుతో భేటీ అయిన మదన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరేందుకు సీఎంను కలిశారు. మెదక్ ఎంపీ టికెట్ ఇస్తామని కేసీఆర్ ప్రకటించి మోసం చేయడంతోనే తీవ్ర మనోవేదనకు గురై కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇటీవల మాజీ మంత్రి హరీష్ రావు కౌడిపల్లిలోని మదన్ రెడ్డి ఇంటికి వెళ్లి బుజ్జగించినా వారి ప్రయత్నాలు ఫలించలేదు. మదన్ రెడ్డి వెంట మాజీ ఫుడ్ కమిషన్ చైర్మన్ ఎలక్షన్ రెడ్డి కూడా సీఎంను కలిసిన వారిలో ఉన్నారు.



## సంపాదకీయం

# ప్రపంచీకరణకు మార్క్స్ వ్యతిరేకమా?

ప్రపంచీకరణకు పునాది వేసిన స్వేచ్ఛ వాణిజ్య సిద్ధాంతం 18వ శతాబ్దంలో వెలుగులోకి వచ్చింది. దీన్ని ఫ్రాన్సుకు చెందిన 'ప్రకృతి ధర్మవాదులు', తర్వాత సాంప్రదాయ ఆర్థికవేత్తలైన ఆడమ్ స్మిత్, జె.బి.సే అభివృద్ధి చేశారు. ఈ సిద్ధాంతం 'ఆర్థిక వ్యవహారాలలో ప్రభుత్వ జోక్యం అవసరం లేదని, దాన్ని ప్రైవేట్ వ్యక్తులకు వదిలివేయాలని చెబుతుంది. కానీ అందుకు భిన్నంగా నాటి స్వేచ్ఛ వాణిజ్య పోటీ మార్కెట్ నుంచి గుత్త పెట్టుబడిగా తరువాత నేటి కార్పొరేటికరణ వరకు ప్రభుత్వ మద్దతుతోనే పెట్టుబడిదారీ వ్యవస్థగా అభివృద్ధి చెందుతూ, విస్తరిస్తూ ఉన్నది. కాబట్టే మార్క్స్ 'ప్రభుత్వం అంటే పాలకవర్గాల వ్యవహారాలను సక్కబెట్టే యంత్రం' అని అంటాడు. ఇక మన దేశానికి సంబంధించినంత వరకు మౌలిక పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన పెట్టుబడి పెట్టే సామర్థ్యం ప్రైవేట్ రంగానికి లేకపోవడం వల్ల ప్రభుత్వ సహకారంతోనే వాటిని ఏర్పాటు చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు ఆ శక్తి రాగానే నూతన ఆర్థిక సంస్కరణల పేరుతో ప్రభుత్వ రంగాలను ప్రైవేటీకరించే విధానానికి ఈ సరళీకరణ, ప్రైవేటీకరణ, ప్రపంచీకరణ వల్ల ప్రజా సంక్షేమంపై కోతలు విధించబడతాయని మొత్తంగా మన దేశ సార్వభౌమత్వమే ప్రమాదములో పడుతుందనీ వామపక్షాలు విస్తృతంగా సాహిత్యాన్ని తెచ్చారు. తెలుగు సాహిత్యకారులు కూడా 'పడమటి గాలి', 'గ్లోబలి' తదితర పుస్తకాలను తెచ్చారు. ఇక అత్యంత ప్రజాదరణ పొందిన 'పల్లె కన్నీరు పెడుతుందో' అనే గోరటి వెంకన్న పాట తెలిసిందే. వామపక్షాలు చెప్పినట్లే అన్ని రంగాలలో ప్రైవేటీకరణను చూస్తున్నాం. అదే సమయంలో రాజకీయ పార్టీలు పోటీలు పడి సంక్షేమ పథకాలను ప్రకటించడం కూడా చూస్తున్నాం. మరీ కమ్యూనిస్టులు చెబుతున్న స్వేచ్ఛా వాణిజ్యం ద్వారా వ్యాప్తి చెందుతున్న ప్రపంచీకరణను వ్యతిరేకించాలా? ఈ విషయంలో శాస్త్రీయ కమ్యూనిజం సిద్ధాంత మూలకర్తలైన మార్క్స్, ఏంగెల్స్ అంచనా ఏమిటనే విషయాన్ని ఈ వ్యాసం పరిశీలించే ప్రయత్నం చేస్తున్నది. 1848 సెప్టెంబర్ 15, 16, 17 తేదీల్లో స్వేచ్ఛా వాణిజ్యంపై జరిగిన అంతర్జాతీయ వాణిజ్య సదస్సు సందర్భంగా మార్క్స్ ఏంగెల్స్, 'వాస్తవములో కార్మికులకు ఈ స్వేచ్ఛ వాణిజ్యం వరగబెట్టేది ఏం ఉండదు. అలాగని మేము స్వేచ్ఛ వాణిజ్యానికి వ్యతిరేకమా? కాదు. అనుకూలం. ఎందుకంటే ఈ విధానాల వల్ల ఉనికిలోకి వచ్చే వైరుధ్యాలు విశాల భూభాగంలోకి విస్తరిస్తాయి. ఇందువలన బహుముఖ వైరుధ్యాల నుంచి ఒకే ఒక్క గొప్ప వైరుధ్యం తలెత్తుతుంది. ఈ వైరుధ్యంతో ఆ సమూహాలు ముఖాముఖి తలపడతాయి. ఆ రకంగా కార్మిక వర్గానికి విముక్తిని కలిగిస్తుంది.' ఇదీ వారి అంచనా. అంటే పెట్టుబడిదారీ పూర్వ అస్తిత్వాలైన జాతి, మతం, ప్రాంతం, దేశం తదితర బహుముఖ వైరుధ్యాలు రద్దు కాబడి, కార్మికులు – పెట్టుబడిదారులనే గొప్ప వైరుధ్యంగా ఏర్పడి కార్మిక వర్గ విముక్తి జరుగుతుందని వారు చెప్పారు. ఇంకా, 'కమ్యూనిస్టు మానిఫెస్టో'లో, 'పెట్టుబడిదారీ వర్గం ప్రపంచమంతటినీ తన మార్కెట్టుగా చేసుకోవడం ద్వారా ప్రతి దేశంలోనూ సరుకుల ఉత్పత్తికి, సరుకుల వినియోగానికి జాతి, మతాతీత స్వభావాన్ని కల్పించింది. పరిశ్రమల జాతీయ పునాదిని కూడా తొలగించి వేసింది. ఇందువలన స్థానిక పరిశ్రమలన్నీ నాశనమైనాయి. ఇంకా ఏమైనా మిగిలి ఉంటే అవి రోజురోజుకు నాశనం అవుతూ ఉన్నాయి. ఈ పరిణామం సకల నాగరిక జాతులకు జీవన్మరణ సమస్యగా ఉంది. స్థానిక, జాతీయ ఒంటరితనాలు, ఇంకా స్వయంసమృద్ధి స్థితి పోయి నలువైపులా ఇచ్చిపుచ్చుకోవడమూ వివిధ జాతులు ఒకదానిపై ఒకటి ఆధారపడటమూ జరుగుతున్నది. అన్ని దేశాల మేధోపరమైన ఆవిష్కరణలు యావత్తు ప్రపంచ సమిష్టి ఆస్తి అవుతున్నాయి. జాతీయ, ప్రాంతీయ సంకుచితత్వం రాను రాను తగ్గిపోతాయి. ప్రాంతీయ సాహిత్యాల నుంచి విశ్వసాహిత్యం ఉద్భవిస్తున్నది'. ఈ రకంగా పెట్టుబడిదారీ విస్తరణ వల్ల జరిగే మార్పుల పట్ల ఆశావాద దృక్పథం వారిలో కనబడుతుంది. ఒక మాటలో చెప్పాలంటే ప్రపంచ కార్మికులు ఏకం కావటానికి కావలసిన భౌతిక పరిస్థితులను ఇది సృష్టిస్తున్నది. అయితే సోషలిస్టు విప్లవాలకు అనువైన వాతావరణం నెలకొన్నదని అనుకోవచ్చా? వారు అవుననే అంటారు. అదే కమ్యూనిస్టు మానిఫెస్టోలో, 'ఐరోపాను కమ్యూనిజమనే భూతం ఆవరించి'నట్లు చెప్పు కొచ్చారు. అంటే అక్కడ సోషలిస్టు విప్లవానికి అనువైన పరిస్థితులు ఏర్పడ్డాయన్న అంచనాకు వచ్చారు. వారు బ్రతికుండగానే ప్యారిస్ కమ్యూన్ వైఫల్యాన్ని కూడా చూశారు. కానీ సోవియట్ యూనియన్‌లో లెనిన్ నాయకత్వంలో కమ్యూనిస్టు ప్రభుత్వం ఏర్పడింది. అయితే అన్ని దేశాలలో పెట్టుబడిదారీ వ్యవస్థలు ఏర్పడుతున్నప్పుడు ఒక దేశంలో సోషలిస్టు విప్లవం తేవటం, దాన్ని నిలబెట్టుకోవటం అసాధ్యమనే చర్చ కూడా నడిచింది.

ఆ తరువాత 1929లో కోమింటర్న్ ఐరోపా దేశాలలో పెట్టుబడిదారీ విధానం పతనం కాబోతున్నదని అంచనా వేసింది. అది జరగలేదు. కానీ 1950లో చైనాలో రైతాంగ విప్లవం విజయవంతమైంది. ఆ స్ఫూర్తితో నక్సలైట్లు భారతదేశంలో 1970 నాటికే విప్లవానికి అనువైన పరిస్థితులు ఉన్నాయని అంచనా వేశారు.

# ఆ పాపాలే కెసిఆర్‌కు చుట్టుకున్నాయి: కోమటిరెడ్డి



హైదరాబాద్: యాదగిరిగుట్టను పేరు మార్చడమే మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ చేసిన పెద్ద తప్పు అని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చురకలంటించారు. హైదరాబాద్ లో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. అతి త్వరలో యాదాద్రి పేరును యాదగిరిగుట్టగా మారుస్తామన్నారు. యాదగిరిగుట్టలో అవినీతి జరిగిందని, కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆయన చేసిన పాపాలే ఆయనకు చుట్టుకున్నాయని మండిపడ్డారు. దేవుడి పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి సర్వ నాశనం చేశారని ధ్వజమెత్తారు. పార్లమెంటు ఎన్నికల తరువాత విచారణ చేపడుతామని కోమటిరెడ్డి స్పష్టం చేశారు. తాము గేట్లు తెరవలేదని, గేట్లు పగులగొట్టి కాంగ్రెస్‌లోకి వస్తున్నారని, కాంగ్రెస్‌తో 30 మంది బిఆర్ఎస్ ఎంఎల్ఎలు టచ్‌లో ఉన్నారని, బిఆర్ఎస్‌లో ఒక్క ఎంఎల్ఎ కూడా మిగలరని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. ఫోన్ ట్యాపింగ్ అనేది ఏ రాష్ట్రంలో చూడలేదన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థుల కొరత : బీజేపీ



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీని నిధుల కొరత వెంటాడటం లేదని, ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి షెహజాద్ పూనావాలా ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఐటీ నోటీసుల జారీపై ఆ పార్టీ నేతలు గగ్గోలు పెడుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తాను రాజ్యాంగానికి, దేశ చట్టాలకు అతీతమని భావిస్తోందని ఆరోపించారు. పన్ను ఎగవేసి అసత్యాలు చెబుతూ బాధితులమని సానుభూతి సంపాదించవచ్చనేది కాంగ్రెస్ ఆలోచనని పూనావాలా అన్నారు. సామాన్య ప్రజలు పన్నులు కడుతుంటే కాంగ్రెస్ మాత్రం వీవీఐపీ క్యాటగిరీగా భావిస్తోందని దుయ్యబట్టారు.
వారి దోపిడీ పట్టుబడగానే పన్ను చెల్లించేందుకు వెనుకాడుతున్నారని అన్నారు. 2021లో నోటీసులు వచ్చినా దాన్ని సవాల్ చేయడంలో కాంగ్రెస్ జాప్యం చేసిందని, ఆపై సవాల్ చేసిన తర్వాత వారికి ఉపశమనం లభించలేదని తెలిపారు. ప్రధాని మోదీ, బీజేపీని గుడ్డిగా వ్యతిరేకించే కాంగ్రెస్ నేతలు ఇప్పుడు దేశ వ్యవస్థలపైనా దాడికి తెగబడ్డారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇది కాంగ్రెస్ అసహనాన్ని వెల్లడిస్తోందని అన్నారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ సాహు నివాసంలో రూ. 350 కోట్లు పట్టుబడ్డాయని, వారి ఎంపీల వద్ద చాలా డబ్బు ఉందని, ఇది నిధుల సమస్య కాదని ఆ పార్టీకి అభ్యర్థుల కొరత ఉందని ఆయన వ్యాఖ్యానించారు.

# లోక్‌సభ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు..!



న్యూఢిల్లీ : లోక్‌సభలోని 514 మంది సిట్టింగ్ ఎంపీల్లో 225 మందిపై క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఈ మేరకు అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) అధ్యయనంలో వెల్లడైంది. 2019 ఎన్నికల సమయంలో సమర్పించిన అఫిడవిట్ల ఆధారంగా ఏడీఆర్ పలు వివరాలతో నివేదిక విడుదల చేసింది. ఈ నివేదిక ప్రకారం.. క్రిమినల్ కేసులు నమోదైన వారిలో 29 శాతం మందిపై హత్య, హత్యాయత్నం, మత విద్వేషాలను రెచ్చగొట్టడం, అపహరణ, మహిళలపై నేరాలకు పాల్పడటం లాంటి తీవ్రమైన కేసులు ఉన్నట్లు వెల్లడైంది. మొత్తం 9 మందిపై హత్య కేసులు నమోదు కాగా, వీరిలో ఐదుగురు బీజేపీకి చెందినవారే. 28 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు కాగా, వీరిలో 21 మంది బీజేపీకి చెందిన వారే కావడం గమన్హారం. మహిళలపై నేరాలకు సంబంధించి 16 కేసులు, 3 అత్యాచారం కేసులు నమోదయ్యాయి. లోక్‌సభ ఎంపీల్లో 5 శాతం మంది కోటీశ్వరులు ఉన్నారు. వీరి ఒక్కొక్కరి సంపద రూ. 100 కోట్లకు పైమాటే. అత్యంత ధనిక ఎంపీల్లో కాంగ్రెస్ పార్టీకి చెందిన నకుల్ నాథ్ తొలిస్థానంలో ఉన్నారు. తర్వాతి స్థానాల్లో డీకే సురేశ్(కాంగ్రెస్), రఘురామకృష్ణ రాజు ఉన్నారు. 73 శాతం మంది ఎంపీలు గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు.

# కడియం శ్రీహరి నమ్మక ద్రోహి: దాస్యం వినయ్ భాస్కర్

హైదరాబాద్: మాజీ మంత్రి, బిఆర్ఎస్ ఎంఎల్ఎ కడియం శ్రీహరి, కావ్య తీరు బాధ కలిగించిందని బిఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ తెలిపారు. తెలంగాణ భవన్ నుంచి వినయ్ భాస్కర్ మీడియాతో మాట్లాడారు. కడియం శ్రీహరి నమ్మక ద్రోహి అని, ఆయన ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. కడియం ఎంతో మందిని బలి పశువులను చేశారని, రాజయ్యను కాదని కడియంకు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ టికెచ్ ఇచ్చారని పేర్కొన్నారు. కడియం శ్రీహరి వెంటనే తన ఎంఎల్ఎ పదవికి రాజీనామా చేయాలని ధాస్యం డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీతో కుమ్మక్కై కడియం కుట్రలు చేస్తున్నారని దుయ్యబట్టారు. కావ్య అభ్యర్థిత్వాన్ని అనేక వర్గాలు, దళిత సంఘాలు వ్యతిరేకించాయని, శ్రీహరి అహంకారాన్ని మోసాన్ని ప్రజలు గమనిస్తున్నారని మండిపడ్డారు.



## పిచ్చోని లెక్క ఆ ఇద్దర్నీ నమ్మినా...

# కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

ఇంటి దొంగలే బీఆర్ఎస్ కు వెన్నుపోటు పొడిచారని మాజీ మంత్రి కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. పట్నం మహేందర్ రెడ్డికి పార్టీ తక్కువేం చేయలేదని, అయినా ఆయన పార్టీని విడిచి వెళ్లిపోవడం దారుణమని అన్నారు. తెలంగాణ భవన్ లో శుక్రవారం చేవెళ్ల సెగ్మెంట్ పార్టీ నేతలతో ఆయన మాట్లాడుతూ రంజిత్ రెడ్డి చాలా మాటలు చెప్పాడని, చివరకు హ్యాండిచ్చి వెళ్లిపోయాడని అన్నారు. పిచ్చోని లెక్క ఆ ఇద్దర్నీ నమ్మినానని ఆవేదన వ్యక్తం చేశారు. మల్కాజిగిరి లోక్ సభ నియోజకవర్గం బరిలో నిలబడి పోట్లాడదామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సవాల్ విసిరినా, ఆయన స్వీకరించేలేదన్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్న సమయంలో సీనియర్ నేతలు కడియం, కేకే కాంగ్రెస్ లో చేరుతున్నారని కేటీఆర్ అన్నారు.



# రాంగ్ ట్రాక్ లో కేటీఆర్...?

హైదరాబాద్: లోక్‌సభ స్థానాల వారీగా చేస్తున్న సమీక్షా సమావేశాల సందర్భంగా అగ్రనేతల వ్యవహారశైలిపై బీఆర్ఎస్ క్యాడర్‌లో అసంతృప్తి కనిపిస్తోంది. కేటీఆర్ నియోజకవర్గాల వారీ సమీక్ష సమావేశాల్లో రేవంత్ రెడ్డిని తిట్టి? ఎన్నికల్లో దున్నిపారేస్తామని ప్రసంగించి వెళ్లిపోతున్నారు. గ్రౌండ్ లెవల్లో పరిస్థితిని అర్థం చేసుకునేందుకు ప్రయత్నించడం లేదు. కనీసం సమీక్షకు ఆహ్వానించిన వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు కూడా ఏ మాత్రం ప్రయత్నించడంలేదు. దీంతో ద్వితీయ శ్రేణి క్యాడర్ లో అసహనం పెరిగిపోతోంది. పరిస్థితి దిగజారిపోతూంటే.. కేటీఆర్ సమీక్షల పేరుతో పిలిచి .. ఇలా ప్రసంగాలు ఇచ్చి పంపించేస్తుండటంతో చాలా మంది ఆసక్తి కోల్పోతున్నారు.సికింద్రాబాద్, మల్కాజిగిరి, చేవెళ్ల ఎంపీ స్థానాలపై హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశాలను నిర్వహించారు. అభ్యర్థులు, ఇతర సీనియర్ నేతలు హాజరయ్యారు. కానీ అసలు సమీక్ష అంట ?ఏమీ జరగలేదు. ఎంపీ స్థానంలో బలాబలాలేంటి..? బలహీనతలేంటి..? గతంలో జరిగిన పొరపాట్లేంటి..? వాటిని ఇప్పుడు ఎలా అధిగమించాలి..? స్థానిక నేతల మధ్య సఖ్యత ఉందా? లేదా? లేకపోతే వారిని ఎలా సమన్వయం చేయాలి..? ప్రత్యర్థులు, వారి పార్టీల స్థితిగతులేంటి..? ఇలా సమస్యలను గుర్తించి పరిష్కరించి క్యాడర్‌కు దిశా నిర్దేశం చేయాలి. కానీ కేటీఆర్ అసలు ఇదంతా పనికి రాని వ్యవహారం అనుకుంటున్నారు. అధిష్టానం వద్ద పలుకుబడి కలిగిన ఒకరిద్దరు నేతలు మాట్లాడటం, ఆ తర్వాత వర్కింగ్ ప్రెసిడెంట్‌తో మాట్లాడించి, వెంటనే సమావేశాన్ని ముగింపజేయటం పరిపాటిగా మారింది. కేటీఆర్ ప్రధానిపైనా, ముఖ్యమంత్రిపైనా నోరు పారేసుకోవటం, దుర్భాషలాడటం చేస్తున్నారు. అవి మీడియాలో హైలెట్ కావొచ్చు కానీ.. ఎన్నికల్లో ఎలా ఉపయోగపడతాయని క్యాడర్ అయోమయానికి గురవుతున్నారు. ఎన్నికల సభల్లో అలాంటి విమర్శలు చేసుకోవచ్చు కానీ.. సమీక్షల్లో చేయాల్సిన అవసరం ఏమిటనేది సమావేశాలకు హాజరయ్యే వారికీ అర్థం కావడం లేదు. తమను ఓడించి ప్రజలు తప్పు చేశారని.. వారు తప్పు తెలుసుకుంటారన్నట్లుగా కేటీఆర్ మాట్లాడుతున్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రెండు కంటే తక్కువ శాతం ఓట్ల తేడా ఉందని ఆ మార్పు రావడానికి ఎంతో కాలం పట్టదని బీఆర్ఎస్ నేతలు సర్ది చెప్పుకుంటున్నారు. కేటీఆర్ పదే పదే ఈ రెండు శాతం తేడా ఓట్ల సిద్ధాంతాన్ని చెబుతున్నారు. ప్రజలు తప్పు చేశారన్నట్లుగా మాట్లాడుకున్నారు. ఎన్నికల్లో గెలుపు ఓటములు సహజం. గెలిచిన పార్టీలు ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టి సారిస్తాయి. వాళ్లకు అవకాశం ఇచ్చిన ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి కృషి చేస్తాయి. కానీ తెలంగాణలో మాత్రం భిన్నపరిస్థితులు నెలకొన్నాయి. బీఆరెస్ ఇప్పటికీ ఓటమిని జీర్ణించుకోలేకపోతున్నది. ప్రజలకు తాము ఎంతో చేసినా మమ్మల్ని ఆదరించలేదని వాపోతున్నది. వాస్తవాలను విస్మరిస్తే అవి మరో రూపంలో ముందుకు వస్తాయన్న వాస్తవాన్ని గత పాలకులు ఇప్పటికీ అంగీకరించడం లేదన్న వాదన వినిపిస్తోంది. తెలంగాణలో కనీ వినీ ఎరుగని అభివృద్ధి చేశామని అయినా ప్రజలు ఓడగొట్టారని .. వాళ్లకు మంచి చేయకుండా యూట్యూబ్ చానళు పెట్టుకున్నా గెలిచేసేవారమని కేటీఆర్ నిట్టూర్పులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కేటీఆర్ తీరు చూస్తూంటే? ఆయన ప్రజా తీర్పును జీర్ణించుకోలేకపోతున్నారని సులువుగానే అర్థమవుతుంది. రాజకీయాల్లో అభివృద్ధి అనే ప్రాతిపదికన ఎన్నికలు జరిగితే చరిత్రలో కొంత మంది నేతలకు ఓటమి అనేదే ఉండకూడదు. అయినా వారెవరూ తాము అభివృద్ధి చేయకుండా కుల రాజకీయాల్ని చేసి ఉంటే గెలిచి ఉండేవాళ్లమని అనుకోలేదు. మరోసారి కష్టపడి ప్రజల మనసుల్ని గెలుచుకనే ప్రయత్నం చేస్తున్నారు. ఎందుకు అంటే అది రాజకీయం. ప్రజాస్వామ్య రాజకీయాలు అంటే అంతే. ప్రజలు ఎందుకు ఎన్నుకుంటారు.. ఎందుకు తిరస్కరిస్తారో అంచనా వేయలేం. అయితే తెలంగాణలో ప్రజలు కేటీఆర్, కేసీఆర్ లను వద్దనుకోవడానికి .. అభివృద్ధి కారణం కాదు. ఈ విషయంలో ప్రజలు బీఆర్ఎస్ కు మేలైన మార్కులు వేస్తారు. అయినా అధికారంలో ఉండకూడదని కోరుకున్నారు. దానికి కారణం ఖచ్చితంగా యూట్యూబ్ చానళ్లు పెట్టలేకపోవడం కాదు. ఎందుకంటే.. కాంగ్రెస్ కు పది శాతం మీడియా.. ఆన్ లైన్ మీడియా సపోర్ట్ ఉంటే.. మిగతా 90 శాతం బీఆర్ఎస్‌కే ఉంది. లోక్‌సభ ఎన్నికలు బీఆర్ఎస్ కు అత్యంత కీలకం. ఫలితాలు తేడా వస్తే పార్టీ ఉనికిపైనే ప్రభావం చూపుతుంది. ఎన్నికల ఫలితాలను విశ్లేషించుకున్న తరవాత లోపాలు సవరించుకుని ప్రయత్నిస్తే కోలుకునే అవకాశం ఉంటుంది. అలా కాకుండా.. ప్రజలే తప్పు చేశారని అనుకుని.. వారు పశ్చాత్తాప పడతారని భావిస్తూ ఆత్మవంచన చేసుకుంటే.. ఇంకా ఇంకా నష్టపోతామని పలువురు నేతలు అంతర్గత సంభాషణల్లో సెటైర్లు వేస్తున్నారు. ఎలాంటి ఫలితమైన బీఆర్ఎస్ నాయకత్వం తీసుకునే చర్యలను బట్టే ఉంటుందనుకోవచ్చు.

# కాంగ్రెస్ లో సీట్ల పంచాయితీ

హైదరాబాద్: ముందొచ్చిన చెవుల కన్నా వెనకొచ్చిన కొమ్ములకే వాడి ఎక్కువన్నట్లు తెలంగాణ రాజకీయాలు మారిపోయాయి. గెలుపు గుర్రాల పేరుతో తెలంగాణ కాంగ్రెస్ వలస నేతలకే పెద్ద పీట వేస్తోంది. బాగా ఆర్థికంగా డబ్బున్న వ్యక్తులను ఇతర పార్టీల నుంచి తీసుకొచ్చి మరీ టికెట్లు కేటాయిస్తోంది. మరోవైపు ఫ్యామిలీ మెంబర్స్ కూడా పార్లమెంట్ టికెట్ రేసులో ఉంటున్నారు. దీంతో కాంగ్రెస్‌లో ముసలం రాజుకుంటోంది. దీనిపై నేరుగా సీఎం ముందే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్లమెంట్ టికెట్లు కూడా ఫ్యామిలీ మెంబర్స్ కే దక్కుతున్నాయని అసమ్మతి గళం వినిపిస్తున్నారు. ఇంతకీ తెలంగాణ కాంగ్రెస్‌లో ఏం జరుగుతోంది..? పెండింగ్ సీట్లపై అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకోనుంది..?తెలంగాణలో అధికార కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికలను ఇజ్జత్ కా సవాల్ గా తీసుకుంది. మొత్తం 17 పార్లమెంట్ స్థానాల్లో 14 గెలిచి తీరాలని టార్గెట్ ఫిక్స్ చేసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. తమ వందరోజుల పరిపాలనకు ఈ ఎన్నికలు రెఫరెండం అంటూ పదేపదే చాలెంజ్ చేస్తున్నారు. అయితే ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థుల విషయంలో.. రేసుగుర్రాలంటూ కొత్త సాంప్రదాయానికి తెర దీశారు. ఆర్థికంగా బలమైన నేతలని ఇతర పార్టీల నుంచి తీసుకొచ్చి మరీ టికెట్లు కేటాయిస్తున్నారు. ఈ విషయంలో పార్టీలో తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. నిన్నటి వరకు పార్టీని తిట్టిన వారిని.. కార్యకర్తలపై కేసులు పెట్టిన వారిని తీసుకొచ్చి టికెట్లు ఇవ్వడం ఏంటని ప్రశ్నిస్తున్నారు.ఇతర పార్టీల నుంచి వచ్చిన పలువురు నేతలకు కాంగ్రెస్ టికెట్లిచ్చింది. చేవెళ్ల తరపున రంజిత్ రెడ్డి, సికింద్రాబాద్ నుంచి దానం నాగేందర్, మల్కాజ్గిరి నుంచి సునీతా మహేందర్ రెడ్డి, పెద్దపల్లి నుంచి గడ్డం వంశీలకు టికెట్ లు కేటాయించారు. ఈ విషయంలో చాలా మంది నేతలు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీనియర్ నేత వి.హనుమంతరావు పార్టీ వేదిక మీద ప్రెస్ మీట్ పెట్టి మరీ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి స్థానంలో ఉన్న రేవంత్ రెడ్డి ఇతర పార్టీ నేతల ఇళ్లకు వెళ్లడం సరైన సాంప్రదాయం కాదంటూ విమర్శలు గుప్పించారు.ఇక వలస నేతలకు టికెట్లు ఇవ్వడం విషయంలో స్వయంగా సీఎం రేవంత్ రెడ్డి ముందే సీనియర్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అసంతృప్తి వ్యక్తం చేశారు.

# ఆపరేషన్ గరుడ.. ఇంకా చాలా ఛేదించాలి!



విశాఖ తీరంలో ఆపరేషన్ గరుడ.. ఒళ్ళు గగు ర్పొడిచే ఒక వైపరీత్య వాస్తవాన్ని వెలుగులోకి తెచ్చింది. మిల్లి గ్రాములు..గ్రాములు పోయి కిలోలు... అందునా ఏకంగా పాతిక వేల కిలోలు! జేబుల్లో... చిన్నచిన్న సంచుల్లో, గోతాల్లో రవాణా చేసే స్థితి నుంచి ఏకంగా ఒ క భారీ కంటైనర్‌లో విదేశాల నుంచి దిగిన కొకైన్ పట్టుబడింది.

అందులో ఒక్కొక్కటి 25 కేజీల చొప్పున వెయ్యి బ్యాగులు ఉన్నాయి. అయితే అది అలా పట్టుబడకుండా నిగూఢంగా అక్రమ మార్గాల ద్వారా జనాన్ని చేరి ఉంటే... కొన్ని దశాబ్దాల పాటు భావితరాల భవిష్యత్తు అంధకార బంధురమై ఉండేది. ఈ విషయంలో సీబీఐని మెచ్చుకోకుండా ఉండలేము. మాదకద్రవ్యాల సమస్య ఎంత తీవ్రస్థాయిలో ఉన్నదో, అది ఎంతటి పెనుభూతమై సమాజంలో వ్యాపించి ఉన్నదో కళ్లకు కట్టినట్టుగా చూపించిన ఘటన ఇది. కొకైన్ కంటైనర్ కాకినాడ జిల్లా యు.కొత్త పల్లిలో ఉన్న ఒక ఆక్వా ఎక్స్‌పోర్టు కంపెనీ చిరునామాకు వచ్చింది. అది ఎవరిదో కూపీలాగే పనిలో సీబీఐ అధికారులు ఉన్నారు. వారు చేయాల్సిన పనులను వారు చేస్తారు. దర్యాప్తులు, కేసులు, అరెస్టులు వగైరా జరుగుతాయి. కానీ అసలైన నేరస్తులు పట్టుబడతారా, వీటి దిగుమ తులను పూర్తిగా ఆపుతారా, అంత సరుకు ఇక్కడ ఎన్ని రకాలుగా ఎన్నివిధాలుగా వినియోగదారులకు చేరుతున్నదో పోలీసులు తెలుసుకోగలు గుతారా... ఇవన్నీ సమాధానం లేని ప్రశ్నలే.

ఎందుకంటే మాద క ద్రవ్యాల విషయంలో వినియోగించేవారి పేర్లు వెల్లడి అయినట్టుగా వీటిని మార్కెట్ చేస్తున్నవారి పేర్లు వెల్లడి కాకపోవటం మనం గమనిస్తున్నాం.ఎన్నికల వేళ సాధారణంగా ఇంత పెద్ద మొత్తంలో డబ్బు పట్టుబడటమే చూస్తుంటాం. కానీ ఇది అనుకో కుండా ఎదురైన అవాంఛనీయ ఘటన. ఇంతస్థాయిలో మాదక ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉన్నదా... అన్న అంశమే పోలీసులనే కాదు, సమాజం లోని అన్ని వర్గాలను ఉలిక్కిపడేలా చేసింది. అటు అంతర్జాతీయ నేర సామ్రాజ్యం తెలుగునేలపైన ఇంతగా విస్తరించడం, ఇటు అంతస్థాయిలో నార్కోటెక్స్ మాద క ద్రవ్యాలను అమ్మగల మార్కెట్ ఇక్కడ ఉండటం... ఈ రెండూ అత్యంత అవాంఛనీయమైన, ఆందోళనని కలిగించే అంశాలే. డ్రగ్ డిటెక్టివ్ కిట్‌తో పరిశీలించి నప్పుడు అదంతా కొకైన్ అని తేలింది. అయితే దీనిని దిగుమతి చేసుకున్నసంస్థ తాలూకూ ప్రతినిధి ఈ అంశం గురించి మాట్లాడుతూ... తాము ఈ 'ఐటమ్' ని దిగుమతి చేసు కోవటం మొదటిసారని, ఇందులో ఉండే సమ్మేళనాలు తమకు తెలియదని చెప్పాడు. తెలుగు రాష్ట్రాల్లో మాదకద్రవ్యాల వాడకం, అది అందుబాటులోకి వస్తున్న మార్గాలపై తరచుగా వార్తలు వస్తున్నాయి. గంజాయిని వక్కపొడి ప్యాకెట్ల సైజులో నింపి కిరాణా దుకాణాల్లో, పాన్ డబ్బా దుకాణాల్లో గుట్టుగా విక్రయిస్తున్నారని తెలుస్తోంది. అంత దగ్గరగా ఇళ్లకు, కాలేజీలకు చేరువగా మాదకద్రవ్యాలు వచ్చే శాయి. కాలేజీ విద్యార్థినీ విద్యార్థులు వీటిని కొనుగోలు చేసి వాడుతున్నారని తెలిసినప్పుడు ఆశ్చర్యపో యాము. తాజాగా ఇప్పుడు పదవ తరగతి విద్యార్థినీ విద్యార్థులు కూడా గంజాయి వాడకానికి అలవాటు పడినట్టు పోలీసుల దర్యాప్తులో తేలింది. తెటలంగాణా లోని జగిత్యా లలో ఒక విద్యార్థిని వింత ప్రవర్తనకు షాక్ తిన్న పోలీసులు దర్యాప్తు జరపగా ఈ విషయం వెలుగులోకి వచ్చింది. ఒడిషా సరిహద్దు లలో, విశాఖ మన్యంలోనూ గంజాయి మొక్కల పెంపకం అడ్డూ అదుపు లేకుండా సాగుతోందన్న వార్తలు రోజూ వస్తు న్నాయి. విశాఖ, వరంగల్ మీదుగా గంజాయి రవా ణా నిరంతరం సాగుతోంది. గంజాయి ప్యాకెట్లను, బంగీలను పోలీసులు పట్టుకుంటున్నారు.

విదేశాల్లో ఉపయోగించే మాదక ద్రవ్యాలు ఖరీదైనవి. వాటిని కొనలేని వారు గంజాయికి బానిసలవుతున్నారు. గంజా యి మొక్కల పెంపకం, రవాణా అంతా వ్యవస్థీకృతంగా సాగుతోంది. ఇందులో పోలీసులు, అధికార యంత్రాం గం, రాజకీయ నాయ కుల పాత్ర ఉన్నట్టు తరచూ ఆరోప ణలు వస్తు న్నాయి. మాదక ద్రవ్యాలను వినియో గించే వారు సెటలబ్రిటీలు అయినప్పుడు మాత్రమే వీటి తాలూ కూ హడావుడి, ప్రజల్లో కుతూహలం కనబడుతు న్నాయి. అయితే ఇప్పుడు పట్టుబడిన డ్రగ్ పరిమా ణాన్ని చూస్తే... ప్రతి ఇల్లు ఆందోళన చెందాల్సిన సంద ర్భం. అలాగే ప్రతి తల్లిదండ్రులు ఈ మహమ్మారి ఎక్కడి వరకు వచ్చేసిందోననే భయాన్ని, సందిగ్ధాన్ని తీర్చు కు ని, తమ పిల్లలు సురక్షితంగానే ఉన్నారని తెల్చుకుని ఊపిరి పీల్చుకోవాల్సిన పరిస్థితి. పోలీసులు మాత్రమే సీరియస్ గా తీసుకుని వారి విధులను నిర్వర్తించినంత మాత్రాన ఈ ఉపద్రవం తొలగుతుందని చెప్పలేము.

## ఉగాది తర్వాత జనాల్లోకి కేసీఆర్

హైదరాబాద్: తొమ్మిదేళ్ల పాలనానంతరం అసెంబ్లీ ఎన్నికల్లో గులాబీ పార్టీ భారీ దెబ్బను చవిచూసింది. అధికారం కోల్పోయిన బీఆర్ఎస్.. అందుకు గల కారణాలను గత మూడు నెలలుగా సమీక్షించుకుంటూ వస్తుంది. ఊహించని ఓటమిని చవిచూసిన గులాబీ దళపతి కేసీఆర్.. ఫామ్ హౌస్‌కే పరిమితమైపోయారు. కానీ నియోజకవర్గాలుగా సమీక్షలు నిర్వహిస్తూ అసెంబ్లీ ఎన్నికల్లో వేసిన తప్పటడుగులను గుర్తిస్తున్నారు. ఇదే సమయంలో విజయ గర్వం మీదున్న కాంగ్రెస్ పార్టీని కట్టడి చేయడానికి వ్యూహాలు రచిస్తున్నారు. ముఖ్యంగా సీఎం రేవంత్ రెడ్డి దూకుడుకు కళ్లెం వేసేలా అస్త్రశస్త్రాలను రెడీ చేసుకుంటున్నారు.ఎన్నికలు ముగిసిన వెంటనే అసెంబ్లీ సమావేశాలు కొనసాగడం.. అదే సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అవినీతి అంటూ కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణంపై విచారణ, గొర్రెల స్కాం, దళితబంధులో అవినీతి, ఫోన్ ట్యాపింగ్ ఇలా ఒక్కొక్కటి బీఆర్ఎస్ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ఈ క్రమంలోనే లోక్ సభ ఎన్నికల నగారా మోగడంతో గులాబీ పార్టీకి ఊపిరి తీసుకునే సమయమే దొరకడం లేదు. ఇక సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ లీడర్లు చేసే కామెంట్లపై బీఆర్ఎస్ నుంచి కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే కౌంటర్ ఎటాక్ చేస్తున్నారు. ఇక మిగిలిన నేతల్లో చాలా మంది సైలెంట్ కాగా, అడపాదడపా మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి, కడియం శ్రీహరితోపాటు ఇద్దరు ముగ్గురు మాత్రమే కౌంటర్ ఇస్తున్నారు. ఇక అధికారం కోల్పోయామన్న నైరాశ్యంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, కీలక లీడర్లు కాంగ్రెస్ పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఈక్రమంలో లోక్ సభ ఎన్నికల్లో ఎలా గట్టెక్కాలి..? ఎలాంటి ప్రచార అస్త్రాలు సంధించాలి..? ఇలా కాంగ్రెస్‌ను ఢీకొట్టే వ్యూహాలను కేసీఆర్ రెడీ చేసినట్లు సమాచారం.

# మోడీ.... భయాలు........!

స్వతంత్ర భారత దేశ చరిత్రలో మొదటి సారిగా అధికారంలో ఉన్న ఓ ముఖ్యమంత్రిని అవినీతి ఆరోపణలతో ఎన్నికల సమయంలో అరెస్ట్ చేయడంలోని ఔచిత్యమును అటుంచితే ఎన్నికల సమయంలో తిరుగులేని విధంగా వ్యవహరిస్తున్న బిజెపిని అంతుబట్టని ఓ భయం వెంటాడుతున్నట్లు వెల్లడి అవుతుంది. గత సంవత్సర కాలంగా జరిపిన పలు ఎన్నికల సర్వేలు బిజెపికి గట్టి పోటీ ఇవ్వగల రాజకీయ పార్టీగాని, కూటమి గాని లేవని స్పష్టం అవుతున్నది. అంతేకాదు, ప్రజాదరణతో ప్రధాని నరేంద్ర మోడీకి పోటీపడ గల నాయకుడు కూడా కనిపించడం లేదు. ఎంతో ఆర్భాటంగా ప్రారంభమైన 'ఇండియా' కూటమి గత డిసెంబర్‌లో ఐదు రాష్ట్రాలకు జరిగిన అసెంబ్లీ ఎన్నికల అనంతరం గాలి బుడగ మాదిరిగా పగిలిపోయింది. చివరకు ఈ కూటమి ఏర్పాటులో కీలక సూత్రధారిగా వ్యవహరించిన నితీశ్ కుమార్ స్వయంగా బిజెపితో తిరిగి జతకట్టారు. మరో కీలక నాయకురాలు మమతా బెనర్జీ ఎవ్వరితో పొత్తు లేకుండా ఒంటరిగా పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు.

దేశ రాజకీయాలను తీవ్రంగా ప్రభావితం చేసే అతిపెద్ద రాష్ట్రమైన ఉత్తరప్రదేశ్‌లో గాంధీ కుటుంబం సభ్యులు దశాబ్దాలుగా తమకు కంచుకోటలుగా ఉన్నటువంటి రాయబరేలి, అమేథిల నుండి పోటీ చేసేందుకు వెనకడుగు వేయడం ద్వారా ఒక విధంగా ఈ ఎన్నికల్లో విజయానికి ఆశవదులుకున్నట్లు వెల్లడి అవుతుంది. అయినప్పటికీ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేయడం, అంతకు నాలుగు రోజుల ముందు బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ కుమార్తె కవితను అరెస్ట్ చేయడం గమనిస్తుంటే బిజెపిని తెలియని ఎన్నికల భయం వెంటాడుతున్నట్లు వెల్లడి అవుతుంది. ఎన్‌డిఎ 400కు పైగా సీట్లు గెలుస్తుందని ఎంతో ధీమాగా చెబుతున్నా 2014, 2019 ఎన్నికల నాటి భరోసా ఆ పార్టీ అగ్రనాయకులలో కనిపించడం లేదు.

ముఖ్యమంత్రులుగా పని చేసిన వారే సీట్ ఇవ్వకపోయేసరికి అస్త్రసన్యాసం చేస్తుండటం సరికొత్త పరిణామాలను వెల్లడి చేస్తున్నది. గత నెలలో జారండ్ ముఖ్యమంత్రి హేమంత్ సొరేన్ ను అరెస్ట్ చేశారు. పలువురు కాంగ్రెస్ నాయకులను, ఇతర పార్టీలకు చెందిన నాయకులను కేంద్ర దర్యాప్తు ఏజెన్సీలను చూపి బెదిరించి తమ పార్టీలో చేరేటట్లు వత్తిడి చేస్తున్నారు. వారిని ఎన్నికలలో అభ్యర్థులుగా కూడా నిలబెడుతున్నారు. ఎప్పుడో బంధం తెంచుకున్న టిడిపి, అకాలీదళ్, బిజెడి వంటి పార్టీలను తిరిగి దగ్గరకు చేర్చుకునేందుకు ఎంతగానో శ్రమిస్తున్నారు. ఒకటి, రెండు నియోజక వర్గాలకు మాత్రమే ప్రభావం చూపే చిన్న చిన్న పార్టీలను సైతం దగ్గరకు తీస్తున్నారు. ఒక్క సీటును కూడా వదులుకునేందుకు సిద్ధంగా లేమనే సంకేతం ఇస్తున్నారు. బహుశా మొదటిసారిగా బిజెపి అభ్యర్థుల జాబితాలో అత్యధికంగా ఇతర పార్టీల నుండి వచ్చిన ఫిరాయింపుదారులకు ప్రాధాన్యత ఇస్తున్నారు. ఒకప్పుడు మాది 'విలక్షణమైన' పార్టీ అని గర్వంగా చెప్పుకునే బిజెపి నేతలు, ఇప్పుడు తమకు ఏదో విధంగా సీట్లు గెలవడమే ముఖ్యం అనే విధంగా వ్యవహరిస్తున్నారు. ఒకప్పుడు బిజెపితో పొత్తుకోసం పలుప్రాంతీయ పార్టీలు ఆరాటం చెందుతూ ఉండెడివి. కానీ ఇప్పుడు బిజెపి అగ్రనాయకులు ఆ పార్టీల వెంటబడి పొత్తులకు ఆరాటం చెందుతున్నారు. గత రెండు ఎన్నికలలో పార్లమెంటులో ప్రధాన ప్రతిపక్షంగా గుర్తింపు పొందేందుకు అవసరమైన సీట్లు కూడా పొందలేని కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ప్రసంగాలలో అసహనం కనిపిస్తున్నది. ఆ పార్టీ ఎక్కడ తలెత్తుకు తిరుగుతుందో అనే భయం వ్యక్తం అవుతుంది. చివరకు నోటాతో పోటీ పడే ఓట్లు మాత్రమే గల ఆంధ్రప్రదేశ్‌లో సైతం అక్కడ అధికారంలో ఉన్న వైసిపి మీదకన్నా కాంగ్రెస్‌పై ఎక్కువగా విమర్శలు గురిపెట్టారు. అంతేకాదు, కాంగ్రెస్‌తో ఎవ్వరు చేతులు కలిపేందుకు సిద్ధమవుతున్న వారి పట్ల కూడా ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. అరవింద్ కేజ్రీవాల్ అరెస్ట్‌కు సైతం ఆయన నాలుగు రాష్ట్రాలలో కాంగ్రెస్‌తో సీట్ల సర్దుబాటు చేసుకోవడమే కారణాన్ని అందరికీ తెలుసు. కాంగ్రెస్‌తో చేతులు కలపకపోతే తనను దర్యాప్తు ఏజెన్సీలు ఏమీ చేయవని కొందరు బిజెపి నేతలు రాయబారం నడిపారని స్వయంగా కేజ్రీవాల్ చెప్పారు. ఆయన మాటలను బిజెపి నేతలు ఎవరూ ఖండించనే లేదు. ఎందుకంటే, బిజెపికి దాదాపు సగం సీట్లలో ప్రధాన ప్రత్యర్థి కాంగ్రెస్. ప్రాంతీయ పార్టీలను దర్యాప్తు ఏజెన్సీలను ప్రయోగించో, మరో విధంగానో దారిలోకి తెచ్చుకోవచ్చు. కానీ కాంగ్రెస్ పుంజుకోవడం అంటే బిజెపికి బలహీనం కావడం అవుతుంది. అందుకనే కాంగ్రెస్ ఉనికిని తట్టుకోలేకపోతున్నారు. ఆ పార్టీ బ్యాంకు ఖాతాలను ఎన్నికల సమయంలో స్తంభింపచేసి రోజువారీ ఖర్చులకు సైతం ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడేటట్లు చేయగలిగారు.

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీపై రాజకీయంగా బిజెపి ఎంతగా పోరాటం చేస్తున్నా, తీవ్రమైన చర్యలకు దిగకపోవడానికి కారణం ఆమె కాంగ్రెస్‌ను దూరంగా ఉంచడమే. కేజ్రీవాల్, మాయావతి, అసదుద్దీన్ ఒవైసి వంటి వారు కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాల ఓట్లను చీల్చి బిజెపి అభ్యర్థుల గెలుపుకి పరోక్షంగా సహకరిస్తూ వచ్చారు. తెలంగాణలో బిఆర్ఎస్‌తో ఎన్నికల పొత్తు కుదుర్చుకొంటే, బిజెపి నుండి వచ్చిన వత్తిడుల కారణంగా బి ఎస్‌పి అధిష్టానం వెనుకడుగు వేసిందని, అందుకనే ఆ పార్టీ నుండి బైటకు వస్తున్నానని తెలంగాణ అధ్యక్షునిగా పని చేసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పేర్కొనడం ఈ సందర్భంగా గమనార్హం. కేజ్రీవాల్ ఎన్నికలలో పెద్ద ఎత్తున అభ్యర్థులను నిలబెట్టడం ద్వారా గోవా, గుజరాత్, హర్యానా వంటి రాష్ట్రాలలో కాంగ్రెస్ పలు సీట్లను కోల్పోవలసి వచ్చింది. బిజెపికి ఆందోళనకు కారణమైంది. ముఖ్యంగా సాధారణ ప్రజల సాధికారికతకు దారితీసే విధంగా పరిపాలన అందించడంలో కేజ్రీవాల్ పరోక్షంగా ప్రధాని మోడీకి నిత్యం సవాల్ విసురుతున్నారు. భావోద్వేగ అంశాలలో, భారీ పథకాల అమలులో, అంతర్జాతీయంగా తిరుగులేని నాయకుడని ప్రచారం కల్పించుకోవడం ద్వారా బలమైన నాయకుడిగా మోడీని ప్రజలు గుర్తిస్తున్నా, సుపరిపాలన విషయంలో ఆశాభంగం కలిగిస్తున్నారు. ముఖ్యంగా మెరుగైన విద్య, వైద్య సదుపాయాలు కల్పించడంలో, ఉపాధి అవకాశాలు మెరుగుపరచడంలో ఆయన ప్రభుత్వం చెప్పుకోదగిన కృషి చేయలేకపోతున్నది. అదే సమయంలో దేశంలో ఆర్థిక అసమానతలు పెరిగిపోతున్నాయి. భారత దేశం ప్రపంచంలో ఐదవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా వెలుగొందుతున్నా సాధారణ ప్రజల ఆదాయాలు, జీవన



ప్రమాణాలలో చెప్పుకోదగిన మార్పు రావడం లేదు. అయితే, కేజ్రీవాల్ దేశ రాజధాని ఢిల్లీలో పేద ప్రజలకు మేలైన విద్య, వైద్య సదుపాయాలు అందించడం ద్వారా తిరుగులేని ప్రజా నాయకుడిగా గుర్తింపు పొందుతున్నారు. మొదటిసారిగా గత నెల రోజులుగా బిజెపి కొన్ని ప్రతికూల పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుంది.

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని సుప్రీం కోర్టు స్పష్టం చేయడంతో పాటు, ఈ సందర్భంగా జరిగిన ఆర్థిక లావాదేవీలు బహిర్గతం చేయడం ఒక విధంగా మోడీ ప్రభుత్వానికి ఊహించని దెబ్బ అని చెప్పవచ్చు. ఎప్పుడైనా కార్పొరేట్ సంస్థలు అధికార పార్టీకి ఎక్కువగా విరాళాలు ఇవ్వడం సాధారణ అంశమే అయినప్పటికీ, అత్యధికంగా ఎన్నికల బాండ్లు కొనుగోలు చేసిన వారిలో దేశంలో సంపన్నమైన టాటా, రిలయన్స్, అదానీ, బిర్లా వంటి కంపెనీలు కాకుండా కేంద్ర దర్యాప్తు సంస్థల దాడులకు గురయినవి, వివాదాస్పద ఆర్థిక లావాదేవీలకు పాల్పడినవి ఉండటంతో అధికార పక్షం ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. ఎన్నికల కమిషనర్ అరుణ్ గోయల్ ఆకస్మికంగా రాజీనామా చేయడం కలకలం రేపింది. అందుకు నిర్దిష్టమైన కారణం వెలుగులోకి రాకపోయినప్పటికీ అత్యున్నత స్థాయిలో అంతా సవ్యంగా లేదని వెల్లడి అవుతుంది. తమిళనాడులో అన్నాడిఎంకె పొత్తుకు దూరంగా ఉండటం, ఒడిశాలో ఎంతగా ప్రయత్నం చేస్తున్నా బిజెడి పొత్తుకు రాకపోవడం వంటి పరిణామాలు సహితం అసహనానికి గురిచేస్తున్నాయి. మహారాష్ట్రలో శివసేన, ఎన్‌సిపీలను చీల్చి, ఆ పార్టీలలోని ఎంఎల్ఎలు, ఎంపిలు దాదాపు అందరూ తమ వద్దకు వచ్చేటట్లు చేసుకున్నా ప్రజా సానుభూతి మాత్రం భిన్నంగా ఉన్నట్లు ఆందోళన చెందుతున్నారు. బీహార్‌లో నితీశ్ కుమార్‌ను తిరిగి దగ్గరకు చేర్చుకున్నా ఈ ప్రక్రియలో ఆయన ప్రజలలో అపఖ్యాతి చెందడం ఎన్‌డిఎకు ఓ విధంగా ఇబ్బందికర పరిణామమే. 2019లోనే చట్టం తీసుకొచ్చినా ఇప్పుడు ఎన్నికల ముందు అకస్మాత్తుగా పౌరసత్వ సవరణ చట్టం అమలుకు ఉపక్రమించడం సైతం కేవలం పశ్చిమ బెంగాల్‌లో ఉనికి కాపాడుకోవడం కోసమే అని తెలుస్తున్నది. కానీ ఈ ప్రక్రియలో ఇప్పటివరకు తిరుగులేని విధంగా ఎదుగుతూ వచ్చిన ఈశాన్య రాష్ట్రాలలో ప్రతికూలత ఎదురయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## రియల్.. కుదేల్

**మెదక్ :** మొన్నటివరకూ జోరుగా సాగిన రియల్ వ్యాపారం ఆరునెలలుగా మందగించింది. ధరలు నింగికి ఎగసినా.. వ్యాపారం మాత్రం సాగడం లేదు. పదేళ్ల క్రితం గుంట రూ.20 నుంచి 50 వేలు ఉండగా, ప్రస్తుతం గుంట స్థలానికి రూ.3 నుంచి రూ.4 లక్షల వరకూ ధర పలుకుతోంది. పట్టణాలకు కాస్త దగ్గరగా ఉన్న, రహదారులకు పక్కన గల భూముల ధరలు విపరీతంగా పెరిగాయి. వాస్తవానికి కొన్నినెలలుగా రియల్ ఎస్టేట్ వ్యాపారం తగ్గుముఖం పట్టింది. దీంతో భూముల ధరలు తగ్గుతాయని అందరూ భావించారు. కానీ, అందుకు భిన్నంగా ధరలు మాత్రం ఆకాశంలోనే ఉన్నాయి. గతంలో నిత్యం వ్యాపారులతో కిటకిటలాడే రిజిస్ట్రేషన్, తహసీల్ కార్యాలయాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారంపై ఆధారపడిన వారు అప్పులుచేసి భూములు కొనుగోలు చేశారు. ఆరునెలలుగా వ్యాపారం స్థంభించిపోయింది. ఎంతో ఖర్చుచేసి లేఅవుట్లు వేసినా.. ప్లాట్లు అమ్ముడుపోవడం లేదు. దీంతో తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగి రియల్ ఎస్టేట్ వ్యాపారులు దిక్కుతోచకున్నారు. ప్రభుత్వమే భూముల విలువను పెంచేయడం, అందుకు అనుగుణంగా స్థలాల రేట్లు నిర్ధారించాల్సి రావడంతో లేఅవుట్ స్థలాలు అమ్ముడుపోవడం లేదని వాపోతున్నారు. దాంతో మెదక్ లాంటి వెనకబడిన జిల్లాలో స్థలాల క్రయవిక్రయాలు దారుణంగా పడిపోయాయి. మెదక్ పట్టణంలో 25 వరకూ వెంచర్లు చేసి ప్లాట్లు విక్రయానికి పెట్టగా రెండేళ్ల వ్యవధిలో 30 శాతం ప్లాట్లు అమ్మలేకపోయామని రియల్టర్లు చెబుతున్నారు. మరికొందరు సదరు భూమిని యజమాని వద్ద అగ్రిమెంట్ చేసుకుని వాయిదా వ్యవధిలోగా డబ్బు ముట్టజెప్పలేక నష్టపోయిన సంఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయి. మరోపక్క మెదక్–చేగుంట ప్రధాన రోడ్డులో గజానికే కనీసం రూ.30 వేలు వెచ్చించాల్సి వస్తోంది. గత సంవత్సరం చివరల్లో అసెంబ్లీ ఎన్నికలు, ప్రస్తుతం పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కోడ్ అమలులోకి రావడంతో రియల్ ఎస్టేట్ వ్యాపారం బాగా పడిపోయింది. పర్యవసానంగా భూముల రిజిస్ట్రేషన్లు తగ్గిపోయాయి. ఎన్నికల కోడ్ అమలులో భాగంగా పోలీసులు ఎక్కడిక్కడ చెక్‌పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. జిల్లా సరిహద్దులలో నగదు, మద్యం తరలింపును అడ్డుకుంటున్నారు.

## ధాన్యం కొనుగోళ్లకు కార్యాచరణ




**సిరిసిల్ల :** జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. వచ్చే నెల రెండో వారం నుంచి ధాన్యం మార్కెట్‌కు రానుండడంతో అందుకు అనుగుణంగా అధికారులు యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. కొనుగోళ్లకు అవసరమయ్యే సామగ్రి అందుబాటులో ఉంచే ఏర్పాట్లపై దృష్టి సారించారు. జిల్లాలో యాసంగిలో 1.76 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా 1.73 లక్షల ఎకరాల్లో వరి వేశారు. వరిసాగుకు అనుగుణంగా దిగుబడిపై పౌర సరఫరాల శాఖ యాక్షన్‌ప్లాన్ తయారు చేసింది. జిల్లాలో ధాన్యం కొనుగోళ్లకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. వచ్చే నెల రెండో వారం నుంచి ధాన్యం మార్కెట్‌కు రానుండడంతో అందుకు అనుగుణంగా అధికారులు యాక్షన్‌ప్లాన్ రూపొందించారు. కొనుగోళ్లకు అవసరమయ్యే సామగ్రి అందుబాటులో ఉంచే ఏర్పాట్లపై దృష్టి సారించారు. జిల్లాలో యాసంగిలో 1.76 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగు చేశారు. ఇందులో ప్రధానంగా 1.73 లక్షల ఎకరాల్లో వరి వేశారు. వరిసాగుకు అనుగుణంగా దిగుబడిపై పౌర సరఫరాల శాఖ యాక్షన్‌ప్లాన్ తయారు చేసింది. ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం క్వింటాల్ ధాన్యం ధర ఏ గ్రేడ్ రూ.2203, బీగ్రేడ్ రూ.2183 చొప్పున కొనుగోలు చేయనున్నారు. ఏప్రిల్ రెండోవారం నుంచి కొనుగోలు కేంద్రాలు ప్రారంభించే దిశగా సన్నాహాలు చేస్తున్నారు. జిల్లాలో యాసంగి సీజనల్‌లో 1.73 లక్షల వరి సాగు ద్వారా 3.81 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇందులో 81 వేల మెట్రిక్ టన్నులు మిల్లర్లు నేరుగా కొనుగోలు చేస్తారని నిర్ణయించారు. పౌర సరఫరాల శాఖ ద్వారా 3 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి 50 వేల మెట్రిక్ టన్నులు, మేలో 2.50 లక్షల మెట్రిక్ టన్నులు, జూన్‌లో 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం మార్కెట్‌లోకి వస్తుందని అంచనా వేశారు. ఇందులో పౌరసరఫరాల శాఖ ఏప్రిల్‌లో 50 వేలు, మేలో 2,09,500, జూన్‌లో 40,500 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయనున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల్లోని రైతులకు అందుబాటులో ఉండే విధంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నారు. జిల్లాలో 255 గ్రామ పంచాయతీలు ఉండగా 259 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయనున్నారు. ఐకేపీ ద్వారా 44 కేంద్రాలు, సింగిల్ విండోల ద్వారా 201 కేంద్రాలు, డీసీఎంఎస్‌ద్వారా 10 కేంద్రాలు, మెప్మాద్వారా నాలుగు కేంద్రాల ఏర్పాటుకు యాక్షన్‌ప్లాన్ రూపొందించారు.

# బిజెపిపై పోరులో వామపక్షాలు అగ్రభాగాన ఉన్నాయి

**న్యూఢిల్లీ :** లోక్‌సభలో సంఖ్యాబలం తగ్గిందా పెరిగిందా అన్నదాంతో నిమిత్తం లేకుండా బిజెపిపై పోరుకు ఎజెండాను సెట్‌చేయడంలో వామపక్షాలు ఎప్పుడూ అగ్ర భాగాన వున్నాయని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. 370వ అధికరణ, సిఎఎ, వ్యవసాయ చట్టాలు, ఎన్నికల బాండ్లు ఇలా ప్రతి అంశంపైనా బిజెపికి వ్యతిరేకంగా పోరు సల్పేందుకు సిద్ధంగా వున్నామని చెప్పారు. అలాగే రాబోయే ఎన్నికల్లో తమ సీట్ల సంఖ్య మెరుగుపరుచుకోగలమని ఆశిస్తున్నట్లు చెప్పారు. పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఏచూరి పలు అంశాలపై సవివరంగా తన అభిప్రాయాలు పంచుకున్నారు. దక్షిణాది దేశాల్లో బిజెపి పాగా వేయడం అసాధ్యమని అన్నారు. సీట్ల పరంగా ఈసారి ఎన్నికల్లో వామపక్షాలు కచ్చితంగా తమ బలాన్ని మెరుగుపరుచుకుంటాయి. ఎన్ని సీట్లను గెలుచుకుంటాయనేది కాదు ముఖ్యం. ఎజెండాను రూపొందించడంలో ఎటువంటి పాత్ర పోషిస్తున్నాయన్నది ఇక్కడ కీలకం” అని ఏచూరి పేర్కొన్నారు. ‘గత ఐదేళ్ళ కాలాన్ని ఒక్కసారి పరిశీలించినట్లైతే, బిజెపి తీసుకొచ్చిన విచ్ఛిన్నకరమైన లేదా రాజ్యాంగ విరుద్ధమైన ప్రతి అంశంపైనా వామపక్షాలు ఎజెండాను రూపొందిస్తూ వచ్చాయి. అదే సమయంలో ప్రజా పోరాటాలు నిర్వహించాయి.” అని ఏచూరి తెలిపారు. ఈ సందర్భంగా పలు సమస్యలపై వామపక్షాలు చేసిన పలు పోరాటాలను ఉదహరించారు. ‘370వ అధికరణ రద్దును వ్యతిరేకించింది మొట్టమొదటగా వామపక్షాలే. వాస్తవానికి, సుప్రీం కోర్టు అనుమతి, ఆదేశాలతో శ్రీనగర్‌ను మొట్టమొదట సందర్శించిన రాజకీయ నేత తానేనన్న విషయాన్ని ఏచూరి ఈ సందర్భంగా గుర్తు చేశారు.



# బ్రిటీష్ పాలకుల తొలి ధిక్కార స్వరం....

బ్రిటిష్ రాచరిక నిరంకుశ పాలనను, పక్షపాత ధోరణిని, పంటి బిగువున భరిస్తూ, ఎదురించలేక, తలవంచుకుని బానిసలుగా బతుకుతున్న భారతీయుల నిస్సత్తువకు నూతన శక్తిని ప్రసాదించి, ఆలో చనలను స్వేచ్ఛాస్వాతంత్ర్యాల వైపుకు మళ్లించిన స్వేచ్ఛా ప్రియుడు మంగళ్ పాండే. మూడు పదుల వయసు చూడ కుండానే ప్రాణ త్యాగానికి సిద్ధపడి, ఉరి కంబాన్ని ముద్దాడిన యువ కిషోరం పాండే.1857 నాటికి యావద్భారతాన్ని తన అధీనంలోకి తెచ్చుకున్న బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించి . ఆ కొసలో సిపాయిల తిరుగుబాటుగా చరిత్ర పుటల్లో నిలిచిన. ప్రప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంకు బీజం వేసి, ధిక్కార స్వరాన్ని వినిపించి, సంగ్రామానికి మీసాన్ని మెలితిప్పి, చావు తప్పదని తెలిసి, మొక్కవోని ధైర్య సాహసాలను ప్రదర్శించి, భారత జాతికి మార్గదర్శకునిగా నిలిచిన మేరు నగ ధీరుడు మంగళ్ పాండే. 1857, మార్చి 29... భారత స్వాతంత్ర్య సంగ్రామంలో మరచి పోలేని దినం. ప్రాణాలను పణం గా పెట్టి, బ్రిటీష్ పాలకుల ఆజ్ఞలను ధిక్కరించిన తొలి సైనికుడుగా మంగళ్ పాండే చరిత్ర పుటల్లో చేరిన రోజు.బెంగాల్ నేటివ్ ఇన్ ఫాంట్రీ లో ఒక సాధారణ సిపాయిగా పనిచేసిన మంగళ్ పాండే 1857 ప్రథమ భారత స్వాతంత్ర్య పోరాటాని నాంది పలికాడు.1827, జూలై 19న ఉత్తరప్రదేశ్ లోని బలియా జిల్లా నాగ్వ గ్రామంలో జన్మించి, 34 వ బ్రిటిష్ బెటాలియన్ లో పనిచేసిన అతిచిన్న వయస్సు గల బ్రాహ్మణ యువకుడు మంగళ్ పాండే, తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దూషణకు దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అలా 1857, మార్చి 29న కలకత్తాలో బ్రిటీష్ సార్జెంట్ పై మంగళ్ పాండే దాడిచేయడంతో సిపాయిల తిరుగుబాటుకు నాంది పలికింది. భారతీయుల్లో బానిసత్వ భావాన్ని పారద్రోలుతూ.. స్వాతంత్ర్య కాంక్షని ఉవ్వెత్తున రగిలించిన తొలి ఉద్యమం 1857 సిపాయిల తిరుగుబాటు. అప్పటి వరకు బ్రిటీష్ పాలకుల అజమాయిషీని భరిస్తూ, సామాజిక వివక్ష, లెక్కలేనన్ని అవమానాలు, అంగీకరించలేని స్థాయిలో అసమానతలను సైతం పంటిబిగువన భరిస్తూ వచ్చిన భారతీయ సిపాయిలు.. చివరికి తమ మనోభావాలను దెబ్బతీసేందుకు బ్రిటీషర్లు ప్రయత్నించడంతో తిరగబడ్డారు. ఈ తిరుగుబాటు భారతదేశ స్వాతంత్ర్య పోరాట గతి రీతినే సమూలంగా మార్చేసింది. బ్రిటిష్ పాలకుల పక్షపాతం సిపాయిల్లో తిరుగుబాటు జ్వాల రగిలించింది. 1856లో లార్డ్ కానింగ్ ప్రవేశపెట్టిన జనరల్ బ్రిటీష్ ఎన్‌లిస్ట్‌మెంట్ యాక్ట్ ప్రకారం సిపాయిలు బ్రిటీష్ పాలనలోని ఏ దేశంలోనైనా విధులు నిర్వహించేందుకు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. దీంతో కొంతమంది హిందువులు ఈ యాక్ట్‌పై నిరసన తెలిపారు. అలాగే 1856లోనే రాయల్ కంపెనీ ఎన్‌ఫీల్డ్ తుపాకుల్ని సైన్యంలోకి ప్రవేశ పెట్టింది. వీటిల్లో వినియోగించే తూటాలను సిపాయిలు నోటితో కొరికి అమర్చాల్సి ఉండేది. కాన్పూర్‌లోనూ నానాసాహెబ్ నాయకత్వంలో తిరుగుబాటు ప్రారంభమైంది. కానీ.. సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో ఈ తిరుగుబాటు నీరు గారిపోయింది. బహదూర్ షాని బ్రిటీషర్లు అదుపులోకి తీసుకుని రంగూన్ జైలుకి తరలించడంతో ఉద్యమం గతి తప్పింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయాడు. బ్రిటీషర్లు అప్పట్లో పైచేయి సాధించినా.. ఈ సిపాయిల తిరుగుబాటు మాత్రం స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసిన తొలి పోరాటంగా భారతీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది. కానీ.. ఈ కొరకాల్సిన భాగంలో ఆవు, పంది కొవ్వుని పూశారనే వదంతి అంతటా వ్యాపించింది. దీంతో ఆవును పవిత్రంగా భావించే హిందువులతో పాటు.. పందిని అపవిత్రంగా భావించే ముస్లింలు ఈ తుపాకుల వినియోగాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఫిబ్రవరి 26, 1857న ప్రయోగాత్మకంగా తుపాకుల్ని పరీక్షించాలని బ్రిటీషర్లు ఆదేశించగా.. బారక్‌పూర్‌లోని 19వ దళం సిపాయిలు వ్యతిరేకించారు. దీంతో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకున్నారు.సిపాయిల తిరుగుబాటు అనంతరం 1857, మార్చి 29న అదే బారక్‌పూర్‌లోని 34వ పటాలానికి చెందిన మంగళ పాండే తూటాని వినియోగించేది లేదని తేల్చి చెప్పేశాడు. దీంతో అతనిపై దూషణకి దిగిన సైనికాధికారి లెఫ్టినెంట్ బాగ్‌ని మంగళ పాండే కాల్చి చంపేశాడు. దీంతో క్రమశిక్షణ చర్యల కింద పాండేని ఆంగ్లేయులు ఉరి తీశారు. అనంతరం 19, 34 పటాలాలను రద్దు చేశారు. అయితే.. ఈ తిరుగుబాటు దావానంలా దేశం మొత్తం వ్యాపించింది. దేశంలోని చాలా ప్రాంతాల్లో సిపాయిలు ఆ తూటాలను వినియోగించేందుకు నిరాకరించారు. దీంతో వారిని ఉద్యోగాల్లోంచి తీసేసి.. పదేళ్లు జైలు శిక్ష విధించారు. పాండే తిరుగుబాటు స్ఫూర్తితో.. ఢిల్లీ చేరిన సిపాయిలు భక్తఖాన్ ఆధ్వర్యంలో ఎర్రకోటలో ప్రవేశించి.. బహదూర్ షాని భారతదేశ చక్రవర్తిగా ప్రకటించి ఉద్యమానికి నాయకత్వం వహించమని కోరారు. కాన్పూర్‌లోనూ నానాసాహెబ్ నాయకత్వంలో తిరుగుబాటు ప్రారంభమైంది. కానీ.. సరైన దిశా నిర్దేశం లేకపోవడంతో ఈ తిరుగుబాటు నీరు గారిపోయింది. బహదూర్ షాని బ్రిటీషర్లు అదుపులోకి తీసుకుని రంగూన్ జైలుకి తరలించడంతో ఉద్యమం గతి తప్పింది. నానాసాహెబ్ నేపాల్ పారిపోయాడు. బ్రిటీషర్లు అప్పట్లో పైచేయి సాధించినా.. ఈ సిపాయిల తిరుగుబాటు మాత్రం స్వాతంత్ర్య పోరాటంలో చెరగని ముద్ర వేసిన తొలి పోరాటంగా భారతీయుల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయింది.ఆధునిక భారతదేశంలో పాండేను హీరోగా విస్తృతంగా పరిగణిస్తారు. ఆయనను గౌరవించటానికి 1984 సంవత్సరంలో భారత ప్రభుత్వం తపాలా బిళ్ళను జారీ చేసింది. హిందీ చిత్రం ‘మంగల్ పాండే: ది రైజింగ్’ మరియు 2005 లో ‘ది రోటీ తిరుగుబాటు’ అనే రంగస్థల నాటకంతో సహా అనేక సినిమాలు మరియు రంగస్థల నాటకాలు అతని జీవితంపై ఆధారపడి ఉన్నాయి.

# కేరళ సీఎం కుమార్తెపై ఈడీ కేసు నమోదు

కొచ్చిన్: కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ కుమార్తె వీణా విజయన్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) మనీ లాండరింగ్ కేసు నమోదు చేసింది. వీణ నిర్వహిస్తున్న ఐటీ సంస్థకు ఓ ప్రైవేటు కంపెనీ అక్రమంగా చెల్లింపులు చేసిందనే ఆరోపణలతో ఈ కేసు నమోదైనట్లు ఈడీ అధికారులు బుధవారం వెల్లడించారు. దీనిపై విచారణకు వీణాతోపాటు మరికొందరికి త్వరలో సమన్లు జారీ చేయనున్నారు. కేంద్ర కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ పరిధిలోని సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ కార్యాలయం (ఎస్ఎఫ్ఐవో) ఇటీవల దాఖలు చేసిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకొని వీణ సంస్థపై, మరికొందరిపై పీఎంఎల్ఏ కేసును ఈడీ నమోదు చేసింది. కొచ్చిన్ మినరల్స్ అండ్ రూటైల్ లిమిటెడ్ అనే సంస్థ వీణాకు చెందిన ఎక్సాలాజిక్ సొల్యూషన్స్ కంపెనీకి 2018-19 మధ్య అక్రమంగా రూ.1.72 కోట్ల చెల్లింపులు చేసినట్టు ఆదాయపన్ను శాఖ గుర్తించింది. కొచ్చిన్ మినరల్స్‌కు ఎక్సాలాజిక్ ఎలాంటి సేవలు అందించకుండానే ఈ చెల్లింపులు జరిగినట్లు ఐటీ శాఖ పేర్కొంది. దీంతో ఎక్సాలాజిక్‌పై ఎస్ఎఫ్ఐవో విచారణ జరిపి అక్రమంగా చెల్లింపులు జరిగినట్లు వెల్లడించింది.



# ట్రంప్‌పై పాక్షిక గ్యాగ్ ఆదేశాలు జారీ చేసిన న్యూయార్క్ జడ్జి



**న్యూయార్క్ :** మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, అశ్లీల తారకు రహస్యంగా డబ్బు చెల్లింపులు జరిపిన కేసులో విచారణకు నాయకత్వం వహించిన న్యూయార్క్ న్యాయమూర్తి మంగళవారం ట్రంప్‌పై పాక్షికంగా గ్యాగ్ ఆదేశాలు జారీ చేశారు. సాక్షులపై, ప్రాసిక్యూటర్లపై, కోర్టు సిబ్బంది, వారి కుటుంబాలు లేదా కాబోయే న్యాయమూర్తులపై బహిరంగంగా దాడి చేయరాదని న్యాయమూర్తి జువాన్ మర్చన్ ఆదేశించారు. విచారణకు ముందుగా న్యాయమూర్తి, ఆయన కుమార్తెపై ట్రూత్‌సోషల్‌లో ట్రంప్ వరుస పోస్టులు పెట్టిన కొద్ది గంటల్లోనే ఈ ఆదేశాలు వెలువడ్డాయి. మర్చన్ ‘నిజమైన, సర్టిఫైడ్ ట్రంప్ విద్వేషి’ అని ట్రంప్ అభివర్ణించారు. మరో మాటల్లో చెప్పాలంటే ఆయన నన్ను ద్వేషిస్తున్నారని ట్రంప్ స్పష్టం చేశారు.

# భారతీయుల చొరవను ప్రశంసించిన బైడెన్

**వాషింగ్టన్ :** అమెరికా బాల్టిమోర్ నగరంలోని ఫ్రాన్సిస్ స్కాట్ వంతెన మంగళవారం కూలింది. సింగపూర్ డాలి అనే నౌక వంతెనను ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారని మేరీల్యాండ్ రాష్ట్ర పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదం కారణంగా భారీ ప్రాణ నష్టం జరగకుండా చూసినందుకు నౌకలోని భారతీయ సిబ్బందిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ప్రశంసించారు. వంతెన కూలిపోవడం వల్ల ఆరుగురు మృతి చెందడంపై ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బైడెన్ బుధవారం వైట్‌హౌస్‌లో మాట్లాడుతూ.. ‘తమ ఓడపై నియంత్రణ కోల్పోయామని ఓడలోని సిబ్బంది గుర్తించారు. వెంటనే మేరీల్యాండ్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ట్రాన్స్‌పోర్టేషన్ అధికారులను అప్రమత్తం చేశారు. వెంటనే మేరీల్యాండ్ అధికారులు బ్రిడ్జిని మూసివేసి.. వాహనదారుల్ని నిలిపివేశారు. ఓడలోని సిబ్బంది అలర్ట్ వల్ల పెను ప్రమాదం తప్పింది. ఎంతో మంది ప్రాణాల్ని వారు కాపాడారు.’ అని ఆయన వారిని అభినందించారు. ఈ ప్రమాదం ఉద్దేశపూర్వకంగానే జరిగిందనడానికి కారణాలు లేవు. ఈ ఘటనలో ఎనిమిది మంది చిక్కుకుని ఉంటారని అధికారులు భావిస్తున్నారు. అయితే ఈ సంఖ్య మారవచ్చు కూడా. వీరిలో ఇద్దరినీ రెస్క్యూ అధికారులు రక్షించారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. రెస్క్యూ ఆపరేషన్ ఇంకా కొనసాగుతుంది. అని బైడెన్ అన్నారు. ‘బాల్టిమోర్ నౌకాశ్రయం దేశంలో అతిపెద్ద షిప్పింగ్ హబ్‌లలో ఒకటి. గతేడాది ఎగుమతులు, దిగుమతుల్లో అమెరికాలో అగ్రశ్రేణిగా ఉంది. ప్రతి సంవత్సరం సుమారు 850,000 వాహనాలు ఈ నౌకాశ్రయం గుండా వెళతాయి అని బైడెన్ అన్నారు. ఈ ప్రమాదం కారణంగా ఈ పోర్ట్ మూసివేసినా..



త్వరలోనే మళ్లీ తిరిగి తెరవబడుతుందని’ బైడెన్ అన్నారు. వంతెన కూలిపోవడంతో నదిలో పడి ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారని అమెరికా విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ మంగళవారం ప్రకటించింది. వీరిద్దరూ నిర్మాణ కార్మికులు. వీరిలో ఒకరు శాన్ లూయిస్ పీటెన్‌కు చెందిన 26 ఏళ్ల వ్యక్తి, చిక్విములలోని కామోటన్‌కు చెందిన 35 ఏళ్ల వ్యక్తిగా మేరీల్యాండ్ అధికారులు గుర్తించినట్లు మంత్రిత్వశాఖ ధృవీకరించింది. వీరిద్దరి కుటుంబాలకు సమాచారాన్ని అందించామని అధికారులు తెలిపారు.

# ఆ డబ్బు ఎక్కడుందో కేజ్రీవాల్ చెబుతారు....



**న్యూఢిల్లీ :** మద్యం విధానానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో తన భర్త, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అరెస్టు నేపథ్యంలో ఆయన సతీమణి సునీత బుధవారం సంచలన ప్రకటన చేశారు. మద్యం కుంభకోణంలో నిజానిజాలను తన భర్త గురువారం (మార్చి 28) కోర్టులో బయటపెట్టనున్నట్లు వెల్లడించారు. “మద్యం కేసుకు సంబంధించి ఈడీ ఇప్పటివరకు 250 సార్లకు పైగా సోదాలు జరిపింది. ఎందులోనూ వారికి ఏమీ దొరకలేదు. ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28న కోర్టులో అన్ని నిజాలు వెల్లడిచేస్తానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. లిక్కర్ కుంభకోణం డబ్బు ఎక్కడుందో ఆయన న్యాయస్థానంలో చెబుతారు. అందుకు తగిన ఆధారాలు కూడా ఇస్తారు” అని సీఎం సతీమణి వెల్లడించారు. కేజ్రీవాల్ నిజమైన దేశభక్తుడు, ధైర్యం గల నేత అని తెలిపారు.”నా భర్తను అరెస్టు చేసి కస్టడీలోకి తీసుకున్నారు. ఆయన మధుమేహంతో బాధపడుతున్నారు. కస్టడీలోనూ ఆయన ప్రజల గురించే ఆలోచిస్తున్నారు. అక్కడి నుంచే నీటి సమస్యను నివారించాలని రెండు రోజుల క్రితం మంత్రి ఆతిశీకి లేఖ పంపారు. దీన్ని కూడా కేంద్ర ప్రభుత్వం సమస్యగా మారుస్తోంది. ఆయనపై కేసులు పెడుతోంది. ఢిల్లీని నాశనం చేయాలని వారు (కేంద్రం) కోరుకుంటున్నారు. ఈ పరిణామాలతో ఆయన ఆందోళనకు గురవుతున్నారు” అని సునీత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆమె వీడియో ద్వారా సందేశం విడుదల చేశారు. మద్యం విధానం కేసులో ఈ నెల 21న కేజ్రీవాల్‌ను ఈడీ అరెస్టు చేసిన విషయం తెలిసిందే. కస్టడీ గడువు ముగియనున్న నేపథ్యంలో దర్యాప్తు అధికారులు ఆయనను గురువారం కోర్టులో హాజరుపరచనున్నారు.

ఈ కేసుకు సంబంధించి ఈ నెల 28న కోర్టులో అన్ని నిజాలు వెల్లడిచేస్తానని అరవింద్ కేజ్రీవాల్ చెప్పారు. లిక్కర్ కుంభకోణం డబ్బు ఎక్కడుందో ఆయన న్యాయస్థానంలో చెబుతారు.

# ఢిల్లీ అసెంబ్లీలో ఆప్ ఎమ్మెల్యేల నిరసన



**న్యూఢిల్లీ :** ఆప్ జాతీయ కన్వీనర్, ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్‌ను అరెస్టు చేయడాన్ని ఆప్ ఎంఎల్ఎలు అసెంబ్లీలో తీవ్రంగా నిరసించారు. ‘నేను కేజ్రివాల్‌ను’ అన్న లోగోను ముద్రించిన పసుపు రంగు టీ షర్ట్‌లు ధరించి ముఖ్యమంత్రి ముఖం కటౌట్‌లతో అసెంబ్లీకి వచ్చారు. సభా వేదిక వద్దకు దూసుకొచ్చిన ఆప్ ఎంఎల్ఎలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి మద్దతుగా నినాదాలు చేశారు. ఆప్ నిరసనల కవరేజ్‌కి వచ్చిన ఫోటో జర్నలిస్టులపై మంగళవారం పోలీసులు విరుచుకుపడటంపై ఆగ్రహం వ్యక్తమైంది. కేజ్రివాల్ అరెస్టయిన తర్వాత మొదటసారిగా జరిగిన ఢిల్లీ అసెంబ్లీ సమావేశాలు తీవ్ర నిరసనలతో ప్రారంభమయ్యాయి. అనంతరం స్పీకర్ రామ్‌నవాస్ గోయల్ మాట్లాడుతూ సభ ప్రశాంతంగా కొనసాగేందుకు సహకరించాలని సభ్యులను కోరారు. ఆప్ సభ్యులు నిరసనలను కొనసాగించారు. కేజ్రివాల్ రాజీనామా చేయాలంటూ బిజెపి నేతలు కూడా నిరసనలు చేపట్టారు. దీంతో ఏప్రిల్ 1 వరకు అసెంబ్లీ వాయిదా పడింది. కేజ్రివాల్ అరెస్టును నిరసిస్తూ తిరువనంతపురంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యాలయం వెలుపల ఆప్ కార్యకర్తలు నిరసన తెలిపారు. ప్రధాని మోడీ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఇడి కస్టడీ నుండి తనను విడుదల చేయాలని కోరుతూ ముఖ్యమంత్రి కేజ్రివాల్ పెట్టుకున్న పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు బుధవారం కొట్టివేసింది. కేజ్రివాల్ కోరిన తాత్కాలిక ఉపశమనాన్ని ఇవ్వలేమని స్పష్టం చేసింది. దీనిపై ఏప్రిల్ 2లోగా కౌంటర్ అఫిడవిట్ దాఖలు చేయాల్సిందిగా ఇడిని ఆదేశించింది. తదుపరి విచారణను ఏప్రిల్ 3వ తేదీకి వాయిదా వేసింది. ఇడి తనను అరెస్టు చేయడం ద్వారా మానవ హక్కులను ఉల్లంఘించిందని, వెంటనే తనను విడుదల చేసి, రిమాండ్‌ను రద్దుచేయాలని కేజ్రివాల్ కోరారు. రాజకీయ దురుద్దేశంతోనే ఇడి మూడు వారాల గడువు కోరుతున్నదని కేజ్రివాల్ తరపు వాదనలు వినిపిస్తున్న సింఘ్వి అన్నారు. కావాలనే జాప్యందారీ ఎత్తుగడలను అమలు చేస్తున్నారని విమర్శించారు.


తన అరెస్టును సవాలు చేస్తున్న పిటిషన్‌పై బుధవారమే విచారణ జరపాలని కేజ్రివాల్ ఢిల్లీ హైకోర్టును కోరారు. ‘నేను కేజ్రివాల్‌ను’ అన్న లోగోను ముద్రించిన పసుపు రంగు టీ షర్ట్‌లు ధరించి ముఖ్యమంత్రి ముఖం కటౌట్‌లతో అసెంబ్లీకి వచ్చారు. సభా వేదిక వద్దకు దూసుకొచ్చిన ఆప్ ఎంఎల్ఎలు మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా, ముఖ్యమంత్రికి మద్దతుగా నినాదాలు చేశారు. ఆప్ నిరసనల కవరేజ్‌కి వచ్చిన ఫోటో జర్నలిస్టులపై మంగళవారం పోలీసులు విరుచుకుపడటంపై ఆగ్రహం వ్యక్తమైంది.

# ఎర్ర అరటిపండు చేసే మేలు అంతా ఇంతా కాదు...?



ఎరుపు అరటిపండు ఆరోగ్యానికి చాలా రకాలుగా మేలు చేస్తుంది.అరటి తొక్క ఎరుపు రంగులో ఉండటం వల్ల వాటిలో కెరోటినాయిడ్స్ ఉంటాయి.దానికి ఎరుపు రంగు వాటివల్లే వస్తుంది. ఇది కంటి ఆరోగ్యానికి మంచిది. కెరోటినాయిడ్లను లుటిన్, బీటా కెరోటిన్ అంటారు. ఇది వయస్సు సంబంధిత మచ్చల క్షీణతను నివారిస్తుంది. లుటీన్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల %శుక్లాలు% ప్రమాదాన్ని 25శాతం తగ్గించవచ్చని అధ్యయనాలు చెబుతున్నాయి. ఎర్రటి అరటిపండ్లలోని బీటా కెరోటిన్ కంటెంట్ ఇతర పండ్ల కంటే కంటి ఆరోగ్యాన్ని కాపాడుతుంది.ఎర్రటి అరటిపండులో ఉండే మెగ్నీషియం, పొటాషియం రక్తనాళాలను సడలించి రక్తప్రసరణ సాఫీగా జరిగేలా చేస్తుంది. అరటిపండులో రోగనిరోధక శక్తిని పెంచే విటమిన్ సి ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి కొల్లాజెన్‌ను ఉత్పత్తి చేయడంలో విటమిన్ సి ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఎర్రటి అరటిపండు అనేక రకాల ప్రయోజనాలను అందిస్తుంది. అరటిలో వెయ్యికి పైగా రకాలు ఉన్నాయి. వీటిలో వివిధ రకాల ఆరోగ్యకరమైన పోషకాలు ఉన్నాయి. వీటిని ఆహారంలో తీసుకుంటే అద్భుత ప్రయోజనాలు కలుగుతాయి. ఎరుపు అరటి ఆగ్నేయాసియాలో పెరిగే కోరిందకాయ రుచిని కలిగి ఉంటుంది. ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. ఎర్రటి అరటిపండులో ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే వివిధ రకాల పోషకాలు ఉన్నాయి. ఇందులో విటమిన్ సి, విటమిన్ బి6, యాంటీ ఆక్సిడెంట్, ఫైబర్, క్యాలరీలు చాలా తక్కువగా ఉంటాయి. ఆరోగ్యకరమైన ఆహారంలో ఈ పోషకాలన్నీ అవసరం. ఎర్ర అరటిపండును తీసుకుంటే అది ఆరోగ్యం, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది.దీన్ని రోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల ఖచ్చితంగా బరువు తగ్గవచ్చు.

# కివీ ఎప్పుడు తినాలో తెలుసుకోండి..!



పండ్లు తీసుకోవడం వల్ల మనకు ఎంతో మేలు జరుగుతుంది. పోషకాలు అధికంగా ఉండే పండ్లు మన ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. కొన్ని పండ్లలో ప్రత్యేక గుణాలు ఉన్నాయి. అంటే వాటిలో చాలా పోషకాలు ఉంటాయి. ఈ పండ్లలో కివీ ఒకటి. ఈ తీపి, పుల్లని పండు ప్రజాదరణ రోజురోజుకు పెరుగుతోంది. ఈ పండు అత్యంత ప్రత్యేకత ఏమిటంటే, మీరు దీన్ని తొక్కతో లేదా తొక్క లేకుండా తినవచ్చు. ప్రజలు దాని తీపి పుల్లని రుచిని ఇష్టపడతారు. అయితే, దీన్ని తినడం వల్ల చాలా రోగాలు దూరం అవుతాయని మీకు తెలుసా. కివి తినడం వల్ల కలిగే ప్రయోజనాలేంటి..? పోషకాలు పుష్కలంగా ఉండే కివిలో పొటాషియం, ఫైబర్, విటమిన్ సి, ఫోలిక్ యాసిడ్, విటమిన్ ఇ, పాలీఫెనాల్స్ పుష్కలంగా ఉన్నాయి. కివిలో చాలా తక్కువ కేలరీలు కూడా ఉంటాయి. కాబట్టి ఈ పండు బరువు తగ్గడానికి అమృతం లాంటిది. కివి కంటి చూపును పెంచుతుంది. కివీ తింటే కంటి చూపు మెరుగుపడుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిలో సీజనల్ వ్యాధులు త్వరగా వస్తాయి. అప్పుడు మీ రోగనిరోధక శక్తిని పెంచడానికి కివీని తినండి. ఇందులో ఉండే విటమిన్ సి మీ బలహీనమైన రోగనిరోధక శక్తిని పెంచడానికి సహాయపడుతుంది. కాబట్టి కివీని తీసుకోవడం వల్ల మీకు ప్రభావవంతంగా ఉంటుంది. కివీని క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల ముఖంపైన ఉన్న ముడతలు పోవడంతోపాటు చర్మానికి నిగారింపు వస్తుంది.జ్వరంలో మేలు చేస్తుంది. యాంటీఆక్సిడెంట్లు, విటమిన్ సి, పొటాషియం, ఫైబర్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కివీ జ్వరం వచ్చిన వారికి చాలా ఉపయోగకరంగా ఉంటుంది. మీరు డెంగ్యూతో బాధపడుతుంటే కివీని తినండి. వాస్తవానికి, డెంగ్యూలో ప్లేట్‌లెట్స్ చాలా త్వరగా తగ్గిపోతుంటాయి. కివీ ఈ ప్లేట్‌లెట్లను పెంచడానికి సహాయపడుతుంది. అంతేకాదు.. కివీఫ్రూట్ తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులో ఉండే పీచు, పొటాషియం చెడు కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తాయి. ధమనులను బలోపేతం చేయడానికి పని చేస్తాయి. మానసిక సమస్యలతో బాధపడేవారు ఒత్తిడిని తగ్గించుకోవడానికి కివిని తప్పనిసరిగా తినాలి. మలబద్ధకం నుండి ఉపశమనం కలిగిస్తుంది. మీరు మలబద్ధకంతో బాధపడుతుంటే, ప్రతిరోజూ 2-3 కివీస్ తినండి. నిజానికి, కివి మలబద్ధకం సమస్య నుండి ఉపశమనం పొందడంలో చాలా ఉపయోగకరంగా ఉంటుంది. కడుపుని శుభ్రపరిచే గుణాలు కూడా ఇందులో ఉన్నాయి. అయితే, ఇన్ని లాభాలు కలిగిన కివీ పండు ఎప్పుడు తింటే మంచిదో కూడా తెలుసుకోవాలి..మీరు కూడా కివీ తినాలనుకుంటే, మధ్యాహ్నం లేదా సాయంత్రం కాకుండా ఉదయం 10 నుంచి 12 గంటల మధ్య తినాలి. నిజానికి, కివిలో పోషకాలు పుష్కలంగా ఉన్నాయి. ఇది మీ ఆరోగ్యాన్ని కాపాడుతుంది. మీరు ఖాళీ కడుపుతో కూడా తినవచ్చు. కానీ ఖాళీ కడుపుతో పుల్లని పండ్లను తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్య వస్తుంది. కాబట్టి మీరు అల్పాహారం తర్వాత కివీని తినవచ్చు.

# రాత్రి పడుకునే ముందు అరటి పండు తినడం మంచిదేనా?




అరటి పండు ఆరోగ్యానికి చాలా మంచిది. రోజూ ఒక అరటి పండు తినడం వలన అది మనలో ఇమ్యూనిటీని పెంచుతుందని వైద్యులు చెబుతుంటారు. అయితే మన పెద్దవారు రోజూ ఉదయం అరటిపండు తినాలని చెప్తారు.కానీ కొంత మంది రాత్రి పడుకునే సమయంలో అరటి పండు తింటుంటారు. ఇంకొంత మంది నైట్ షిఫ్ట్ చేస్తూ ఆకలిగా అనిపించినప్పుడు అరటి పండు తింటారు. అయితే అసలు రాత్రి సమయంలో అరటి పండు తినడం ఆరోగ్యానికి మంచిదేనా? దీని గురించి నిపుణులు ఏమనుకుంటున్నారో, ఇప్పుడు తెలుసుకుందాం. అయితే రాత్రి నిద్రపోయే ముందు అరటి పండు తినడం ఆరోగ్యానికి మంచిదేనంట. కంటినిండా నిద్రపోవాలంటే ట్రిప్టోఫాన్ ఉన్న ఆహారాన్ని తినాలి. అయితే అరటి పండులో ట్రిప్టోఫాన్ పుష్కలంగా ఉంటుంది. అందువలన నిద్రపోయే ముందు అరటిపండ్లు తింటే హాయిగా నిద్ర పడుతుందని రాయల్ కాలేజ్ ఆఫ్ ఆక్యుపేషనల్ థెరపిస్ట్స్ నిపుణులు అంటున్నారు. అంతే కాకుండా ఇది ఆరోగ్యానికి కూడా చాలా మంచిది.

# పాదాలలో నొప్పిని లైట్ తీసుకోకండి....!



మనలో తలెత్తే అనారోగ్య సమస్యల గురించి శరీరం మనల్ని ముందుగానే హెచ్చరిస్తుంది. వీటినే లక్షణాలుగా చెబుతుంటాం. కొన్ని రకాల వ్యాధులకు కొన్ని రకాల లక్షణాలు కనిపిస్తుంటాయి. అయితే వీటిని ముందుగా గుర్తించి సరైన చికిత్స తీసుకుంటే సమస్య జటిలం కాకుండా ఉంటుంది. అలా కాకుండా నిర్లక్ష్యం చేస్తే తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇలాంటి లక్షణాల్లో ఒకటి పాదాల్లో నొప్పి. సహజంగా పాదాల్లో నొప్పిని మనం లైట్ తీసుకుంటాం కానీ ఇది తీవ్రమైన వ్యాధికి దారి తీయొచ్చని నిపుణులు చెబుతున్నారు. దీర్ఘకాలికంగా పాదాల్లో నొప్పిగా ఉండడం అధిక కొలెస్ట్రాల్‌కు సంకేతం కావొచ్చని నిపుణులు చెబుతున్నారు. అలాగే కాళ్లలో సరైన రక్తప్రసరణ లేనిసమయంలో కాళ్లలో జలదరింపు, నొప్పి ఉంటుందని చెబుతున్నారు. ఇది శరీరంలో కొవ్వు పెరుగుతోందని చెప్పడానికి ప్రాథమిక సమాచారం. నెల రోజులకుపైగా నొప్పి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలని నిపుణులు చెబుతున్నారు. కొన్ని సందర్భాల్లో నడవడానికి కూడా ఇబ్బంది మారుతుందని చెబుతున్నారు.పాదాలు, కాళ్లలో దీర్ఘకాలికంగా నొప్పి ఉంటే కాళ్లలో రక్త ప్రసరణ సరిగా లేకపోవడంతో పాటు కొలెస్ట్రాల్ పెరగడం కూడా ఒక కారణమని చెబుతున్నారు. ఇది గుండె సంబంధిత సమస్యలకు కూడా సూచనగా చెబుతున్నారు. గణంకాల ప్రకారం భారత దేశంలో 25 నుంచి 30 శాతం మంది అధిక కొలెస్ట్రాల్‌తో బాధపడుతున్నట్లు తేలింది. దీంతో గుండెపోటు, పక్షవాతం వంటి సమస్యలకు దారి తీస్తుందని చెబుతున్నారు. అయితే పెరిఫెరల్ ఆర్టరీ అనే సమస్య వల్ల కూడా పాదాలలో నొప్పి వేధిస్తుందని నిపుణులు చెబుతున్నారు. అయితే ఇది కొంత సమయానికే దానంతట అదే తగ్గిపోతుంది. ఎక్కువకాలంపాటు కాళ్లలో బిగుసుకుపోయి నొప్పి ఉంటే మాత్రం వెంటనే వైద్యులను సంప్రదించాలని చెబుతున్నారు.

# బెల్లం తింటున్నారా....?



బెల్లం ఆరోగ్యానికి ఎంతలా మేలు చేస్తుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఇందులోని ఐరన్, కాల్షియం, పొటాషియం, మెగ్నీషియం, సోడియం, ఫాస్పరస్ వంటివి ఆరోగ్యంగా ఉంచడంలో ఉపయోగపడతాయి.అయితే బెల్లం ఆరోగ్యానికి మేలు చేస్తుంది అనడంలో ఎంత నిజం ఉందో. కొన్ని రకాల సమస్యలతో బాధపడేవారికి మాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇంతకీ బెల్లానికి ఎవరు దూరంగా ఉండాలో ఇప్పుడు తెలుసుకుందాం.. నిపుణుల అభిప్రాయం ప్రకారం మధుమేహ వ్యాధిగ్రస్తులు బెల్లం ఎక్కువగా తినకూడదు. ఎందుకంటే 10 గ్రాముల బెల్లంలో 9.7 గ్రాముల చక్కెర ఉంటుంది. దీన్ని ఎక్కువ మోతాదులో తీసుకుంటే రక్తంలో చక్కెర స్థాయి పెరగవచ్చు. కాబట్టి, చక్కెర సంబంధిత సమస్యల విషయంలో బెల్లం తినకూడదు. బరువు తగ్గాలనుకునే వారు కూడా బెల్లానికి వీలైనంత వరకు దూరంగా ఉండాలి. 100 గ్రాముల బెల్లంలో 385 కేలరీలు ఉంటాయి. పోషకాలు సమృద్ధిగా ఉండటం వల్ల తక్కువ పరిమాణంలో తింటే ఎలాంటి ప్రమాదం ఉండదు. కీళ్ల నొప్పులతో బాధపడే వారు కూడా బెల్లాన్ని తక్కువగా తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. బెల్లం తీసుకోవడం వల్ల కీళ్ల నొప్పులు, వాపులు వచ్చే అవకాశం ఉన్నట్లు చెబుతున్నారు.మలబద్ధకం సమస్యతో బాధపడే వారు కూడా బెల్లానికి దూరంగా ఉండాలి. బెల్లం తీసుకోవడం వల్ల జీర్ణ సంబంధిత సమస్యలు వచ్చే అవకాశం ఉంటుంది.

# యువతలో పెరుగుతున్న క్యాన్సర్....?




ప్రస్తుతం రోజు రోజుకు క్యాన్సర్ కేసులనేవి విపరీతంగా పెరుగుతున్నాయి. వయస్సుతో సంబంధం లేకుండా క్యాన్సర్ అనేది వస్తుందని చెబుతున్నారు నిపుణులు. ప్రారంభంలోనే దీనిని గుర్తిస్తే ఎలాంటి ప్రమాదం ఉండదని, లేకపోతే ప్రాణానికే ముప్పు అని హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నట్లు సర్వేలో వెల్లడైంది. యువతలో పేగు క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్స్ వారసత్వంగా వచ్చే అవకాశాలు ఉన్నాయంట. అదేవిధంగా మనం తీసుకుంటున్న ఆహారం, జీవనశైలి, పర్యావరణ కారకాలు కూడా యువతలో క్యాన్సర్‌ను పెంచుతున్నాయంట. అందువలన యువత ఆరోగ్యం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# అన్నం గంజి సీక్రెట్...!




దాదాపుగా అన్ని ఇళ్లల్లో అన్నం వండేటప్పుడు కచ్చితంగా గంజిని పాడవేస్తూ ఉంటారు.. అయితే ఆ నీటిని పారవేసే బదులు తాగడం వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి.. ఈ గంజిలో ఎన్నో పోషకాలు సైతం ఉంటాయి. పూర్వపు రోజుల్లో చాలామంది పూర్వీకులు గంజి తాగేవాళ్లు..గంజి తాగడం వల్ల శరీరానికి కలిగి ప్రయోజనాలు కూడా చాలా ఎక్కువగానే ఉంటాయి.. ఈ గంజిలో అధిక పోషకాలు ఉండడమే కాకుండా విటమిన్- B, C, E వంటివి కూడా పుష్కలంగా లభిస్తాయి. 1). ఈ గంజిని తాగడం వల్ల శరీరానికి వెంటనే శక్తి లభిస్తుంది. దీనివల్ల అలసట కూడా చాలావరకు తగ్గిపోతుందట. 2). గంజి చర్మానికి కూడా చాలా మేలు చేస్తుంది. ముఖ్యంగా ఎండ నుంచి వచ్చేటువంటి ఇన్ఫెక్షన్ల ప్రభావాన్ని కూడా తగ్గించే శక్తి కూడా ఈ గంజికి ఉంటుంది అందుకే ఈ గంజీ నీటిని ముఖానికి కూడా పట్టించడం వల్ల పలు రకాల ప్రయోజనాలు ఉంటాయి.జుట్టు రాలడం నిరవడం వంటి సమస్యలను కూడా దూరం చేయాలి అంటే గంజిని తలకు పట్టించిన తర్వాత కనీసం 20 నిమిషాల పాటు అలా ఉంచి స్నానం చేయడం వల్ల సమస్యలకు చెక్ పెట్టవచ్చు.అన్నం వండిన తర్వాత వచ్చిన గంజిలో యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలు చాలా పుష్కలంగా ఉంటాయి.. ముఖానికి అప్లై చేయడం వల్ల బ్లాక్ హెడ్స్ వైట్ హెడ్స్ వంటివి తొలగిపోతాయి..గంజి తాగడం వల్ల క్యాన్సర్ వంటి ప్రాణాంతకమైన వ్యాధులను కూడా తగ్గించుకోవచ్చు. అంతేకాకుండా జీర్ణశక్తి కూడా మెరుగుపడుతుందట. ప్రతిరోజు ఈ గంజిని తాగే వారు వారి యొక్క శరీర ఉష్ణోగ్రతను కూడా కంట్రోల్ లో ఉంచేలా సహాయపడుతుంది.

# రాజమౌళి కోసం.. మహేష్ లుక్ ఇదేనా?



ఈ ఫోటోల్లో మహేష్ నయా మెకోవర్ అదిరిపోయింది. లాంగ్ హెయిర్, బియర్డ్ లుక్ లో మహేష్ ని చూసిన ఫ్యాన్స్ హాలీవుడ్ హీరోలా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. సూపర్ స్టార్ మహేష్ బాబు మాటల మాంత్రికుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబో లో తెరకెక్కిన 'గుంటూరు కారం' సినిమా సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. మొదటిరోజే ఈ సినిమాకు కొంచెం మిక్సడ్ టాక్ రావడంలో కలెక్షన్ల మీద ప్రభావం పడుతుందని ట్రేడ్ వర్గాలు భావించాయి. కానీ ఆ అంచనాలను తలకిందులు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోయింది. ఇప్పటివరకు ఏకంగా రూ.250 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టింది. దీంతో ఫ్యాన్స్ ఓ వైపు సంబరాలు చేసుకుం టుంటే మహేష్ బాబు మాత్రం రాజమౌళి సినిమా కోసం వర్క్ షాప్ స్టార్ట్ చేసాడు. ఈ క్రమంలోనే ప్రజెక్టు కోసం సరికొత్తగా మేకోవర్ అవ్వడానికి రీసెంట్ గానే జర్మనీ వెళ్ళాడు జక్కన్న పాన్ వరల్డ్ మూవీ ప్రీప్రొడక్షన్స్ వర్క్‌లో భాగంగా స్టంట్స్‌లో..యాక్షన్‌లో.. ఫారెన్లో ట్రైనింగ్ తీసుకున్నాడు మహేష్ బాబు. ఆ క్రేజీ సీక్వెల్స్ పోయినట్లే.. రీసెంట్‌గా ట్రెక్కింగ్ చేస్తూ.. కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకున్న విషయం తెలిసిందే. ఇక జర్మనీ ట్రిప్ కంప్లీట్ చేసుకున్న మహేష్ బాబు తాజాగా హైదరాబాద్ తిరిగి వచ్చేసాడు. ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా మహేష్ ఫోటోలు సోషల్ సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి. ఈ ఫోటోల్లో మహేష్ నయా మెకోవర్ అదిరిపోయింది. లాంగ్ హెయిర్, బియర్డ్ లుక్ లో మహేష్ ని చూసిన ఫ్యాన్స్ హాలీవుడ్ హీరోలా ఉన్నారంటూ కామెంట్స్ చేస్తున్నారు. బహుశా ఇదే లుక్ తో రాజమౌళి సినిమాలో మహేష్ కనిపించే ఛాన్స్ ఉంది. తలకి క్యాప్, కూలింగ్ గ్లాస్ పెట్టుకొని బ్రౌన్ కలర్ జాకెట్ లో కనిపించిన మహేష్ లేటెస్ట్ స్టైలిష్ లుక్స్ ఫ్యాన్స్ లో మరింత జోష్ నింపింది. ఆఫ్రికన్ అడవుల్లో ఇండియన్ ఇండియానా జోన్స్ రేంజ్ సినిమా ని మహేష్ తో రాజమౌళి ప్లాన్ చేస్తున్నాడు. ఇందుకోసం సుమారు 1000 కోట్లకు పైగా భారీ బడ్జెట్ ని కేటాయిస్తున్నట్లు తెలుస్తోంది సీనియర్ నిర్మాత కె.ఎల్ నారాయణ ఈ ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ లో ఉగాది సందర్భంగా ఈ ప్రాజెక్టుని అఫీషియల్ గా లాంచ్ చేయబోతున్నట్లు తెలుస్తోంది.

# కోడి రామ్మూర్తి బయోపిక్‌లో చరణ్..



క్రీడా నేపథ్యంలో చరణ్- బుచ్చి బాబు సినిమా రూపొందుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో హీరో ఉత్తరాంధ్ర యువకుడిగా కనిపించనున్నారని సమాచారం. మెగా పవర్ స్టార్ రామ్చరణ్ ప్రస్తుతం శంకర్ దర్శకత్వంలో గేమ్ ఛేంజర్ మూవీ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా స్టార్ట్ అయ్యి చాలా నెలలు అయినా.. ఇంకా రిలీజ్ డేట్ ఖరారు కాలేదు. వచ్చే నెలలో విడుదల తేదీని మేకర్స్ ప్రకటించనున్న ట్లు సమాచారం. ఆర్ఆర్ఆర్ తర్వాత చరణ్ నటిస్తున్న సినిమా కావడంతో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇక ఈ మూవీ సెట్స్ పై ఉండగానే.. చరణ్ ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. గేమ్ ఛేంజర్ చిత్రీకరణ పూర్తి అయిన తర్వాత సెట్స్ మీదకు బుచ్చిబాబు- చరణ్ ప్రాజెక్ట్ ను తీసుకెళ్లాలని ప్లాన్ చేస్తున్నారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించి 400 మంది నటీనటులు కావాలని ఒక క్యాస్టింగ్ కాల్ రిలీజ్ చేశారు మేకర్స్. ఫిబ్రవరి 5వ తేదీ నుంచి 17వ తేదీ వరకు విజయనగరం, సాలూరు, శ్రీకాకుళం, విశాఖపట్నంలో ఆడిషన్స్ పెడుతున్నామని, నటించాలని ఆసక్తి ఉన్న వారందరూ రావాలని పేర్కొన్నారు. క్రీడా నేపథ్యంలో చరణ్- బుచ్చి బాబు సినిమా రూపొందుతున్న విషయం అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో హీరో ఉత్తరాంధ్ర యువకుడిగా కనిపించనున్నారని సమాచారం. అందుకే చరణ్ ఆ ప్రాంతం యాస మీద దృష్టి సారించారట. నేర్చుకునే పనిలో ఉన్నారట. అయితే ఉత్తరాంధ్రకు చెందిన మల్లయోధుడు కోడి రామ్మూర్తి నాయుడు జీవిత కథ ఆధారంగా బుచ్చిబాబు స్టోరీ సిద్ధం చేశారని, తెరపై రామ్మూరి పాత్రలో రామ్ చరణ్ కనిపిస్తారని టాక్ వినిపిస్తోంది. మరి కోడి రామ్మూర్తి ఎవరంటే? శ్రీకాకుళం జిల్లాలో పుట్టిన కోడి రామూర్తి నాయుడు కలియుగ భీముడిగా పేరు సంపాదించుకున్నారు. చిన్నవయసులోనే మల్లయుద్ధంలో ఆరితేరేస్థాయికి చేరుకున్నారు. 21 సంవత్సరాల వయసులోనే ఛాతిపై ఒకటిన్నర టన్నుల బండరాయిని మోసి అందరినీ ఆశ్చర్యపరిచారు. నెమ్మది నెమ్మదిగా 3 టన్నుల భారాన్ని మోయగలిగే స్థాయికి చేరుకున్నారు. ఐరెన్ చైన్లు బిగించుకుని, ఊపిరి బిగించి వాటిని ముక్కముక్కలు చేయడంలో రామ్మూర్తి నాయుడును మించిన వారు లేరనే చెప్పొచ్చు. రెండు కార్లను రెండు భుజాలకు ఇనుప గొలుసులతో కట్టించుకుని వాటిని శరవేగంగా నడపమనేవారు. కానీ, కార్లు కదిలేవి కాదు. చూసేందుకే భయమనిపించే ఏనుగును తన ఛాతీపై ఎక్కించుకుని కొన్ని నిమిషాల పాటు అలానే ఉంచి ఆ బరువంతా మోసేవారు. ఇలా రామ్మూర్తి తన విన్యాసాలతో ప్రజలను ఎంతో ఆకట్టుకున్నారు. కోడి రామ్మూర్తి నాయుడు తెలుగు రాష్ట్రంలో ఎంతో మందికి వ్యాయామంతోపాటు బాడీ బిల్డింగ్ లో శిక్షణ ఇచ్చారు. ఇప్పటికీ చాలా జిల్లాల్లో ఏర్పాటు చేసిన వ్యాయామశాలలకు ఆయన పేరునే పెట్టారు. ఇక రామ్ చరణ్16.. కోడి రామ్మూర్తి నాయుడు బయోపిక్ గా తెరకెక్కుతుందో లేదో అన్న విషయం మీద ఇప్పుడు సర్వత్రా చర్చ జరుగుతోంది.

# ఆ క్రేజీ సీక్వెల్స్ పోయినట్లే..

మురుగదాస్ తుపాకీ 2, లోకేష్ లియో 2, విక్రమ్ 2, రాయప్పన్ సీక్వెల్, విజయ్, షారుఖ్ కాంబోలో చేయాల్సిన మూవీ, అలాగే వెట్రిమారన్ తో ఒక సినిమా ఉంది. ఇళయదళపతి విజయ్ ప్రస్తుతం వెంకట్ ప్రభు దర్శకత్వంలో సినిమా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. మీనాక్షి చౌదరి హీరోయిన్ గా నటిస్తోంది. ఈ ఏడాది ఆఖరులో ప్రేక్షకుల ముందుకి వచ్చే అవకాశం అయితే ఉంది. ఇదిలా ఉంటే తమిళ్ రాజకీయాలలో చాలా కాలంగా విజయ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోంది. రాజకీయాలలోకి వస్తాడనే ప్రచారం నడిచింది. ఈ కారణంగా విజయ్ తమిళనాడులో ప్రధాన పార్టీలకి టార్గెట్ అయ్యాడు కూడా. రీసెంట్ గా ఎవరూ ఊహించని విధంగా విజయ్ రాజకీయాలలోకి రాబోతున్నట్లు ప్రకటించడమే కాకుండా పార్టీ పేరు కూడా ఎనౌన్స్ చేశాడు. రానున్న పార్లమెంట్ ఎన్నికలలో తన పార్టీ పోటీ పడటం లేదని, 2027 ఎన్నికలలో అసెంబ్లీ బరిలోకి దిగుతుందని స్పష్టం చేశారు. ప్రస్తుతం తమిళనాడులో డిఎంకే పార్టీ అధికారంలో ఉంది. ప్రతిపక్షంగా ఉన్న అన్నా డీఎంకే పార్టీని బలంగా నడిపించే నాయకత్వం లేదు. ఒక రాజకీయ శూన్యత అయితే ఉంది. దీనిని బీజేపీ అనుకూలంగా మార్చుకునే ప్రయత్నంలో ఉంది. ఇలాంటి సమయంలో ప్రజలలో మాస్ ఇమేజ్ తో పాటు సామాజిక సేవా కార్యక్రమాలతో మంచి పాపులారిటీ సొంతం చేసుకున్న విజయ్ పార్టీ పెట్టడం కచ్చితంగా సెన్సేషన్ అని చెప్పాలి. పూర్తిస్థాయిలో రాజకీయాలలోకి వెళ్లిన తర్వాత సినిమాలు చేయనని విజయ్ ప్రకటించారు. అదే జరిగితే వెంకట్ ప్రభుతో చేస్తోన్న మూవీనే విజయ్ చివరి చిత్రం అయ్యే అవకాశం ఉంది. విజయ్ తో సినిమాలు చేయడానికి చాలా మంది దర్శకులు సిద్ధంగా ఉన్నారు. అలాగే సీక్వెల్స్ కూడా రెడీ అవుతున్నాయి. మురుగదాస్ తుపాకీ 2, లోకేష్ లియో 2, విక్రమ్ 2, రాయప్పన్ సీక్వెల్, విజయ్, షారుఖ్ కాంబోలో చేయాల్సిన మూవీ, అలాగే వెట్రిమారన్ తో ఒక సినిమా ఉంది. కార్తీక్ సుబ్బరాజు దర్శకత్వంలో ఒక మూవీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. విజయ్ రాజకీయాలలోకి వెళ్తే ఈ ఏడు సినిమాల భవిష్యత్తు ఏంటి అనేది పెద్ద ప్రశ్నగా మారింది. విజయ్ కోసం సిద్ధం చేసుకున్న సీక్వెల్స్ పరిస్థితి ఏంటి అనేది ఇప్పుడు ఆ దర్శకులు ఆలోచించుకుంటున్నారు. వీళ్ళలో ఎవరైన వెళ్లి విజయ్ తో కలిసి సినిమాలకి ఫుల్ స్టాప్ పెట్టాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని రిక్వస్ట్ చేసే అవకాశం ఉందా అనేది చూడాలి. అలాగే అభిమానులు కూడా విజయ్ సినిమాలు మానేస్తా అంటే ఒప్పుకోకపోవచ్చు. మరి విజయ్ సినిమా కెరియర్ ప్లానింగ్ ఎలా ఉంటుందనేది భవిష్యత్తులో ఒక స్పష్టత వచ్చే ఛాన్స్ ఉంది.







# ఏడేళ్లకు పైగా బంధం రా..

నాని, కీర్తి సురేష్ కాంబోలో ఇప్పటికే రెండు చిత్రాలు వచ్చాయి. అవి బ్లాక్ బస్టర్ హిట్లుగా నిలిచాయి. నేను లోకల్ సినిమాతో వీరి కాంబో హిట్ కొట్టగా.. దసరాతో బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టేసింది. నేను లోకల్ వచ్చి ఏడేళ్లు అవుతున్న సందర్భంగా నాని, కీర్తి సురేష్‌లు ఫన్నీగా స్పందించారు. నాని కీర్తి సురేష్ ఆన్ స్క్రీన్ కంటే.. ఆఫ్ స్క్రీన్‌లోనే ఎక్కువగా అందరినీ ఆకట్టుకుంటుంది. దసరా ప్రమోషన్స్‌లో నాని, కీర్తి సురేష్‌లు ఎంత అల్లరి చేశారో అందరికీ తెలిసిందే. ఇక సెట్స్‌లోనూ ఈ ఇద్దరూ బాగానే సందడి చేశారు. సెట్స్‌లో షాట్స్‌కి గ్యాప్ వస్తే ఆటలు ఆడుకున్నారు. ఆ వీడియోలు సైతం నెట్టింట్లో బాగానే వైరల్ అయ్యాయి. నేను లోకల్ సినిమాతో నాని, కీర్తి సురేష్‌ల మధ్య మరింతగా క్లోజ్‌నెస్ పెరిగింది. వారి బంధం అలా కొనసాగుతూ వచ్చింది. మహా నటి సినిమాకు సైతం కీర్తి సురేష్‌ను నానియే సజెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. కీర్తి సురేష్ నానిలు కలిసి నటించిన నేను లోకల్ సినిమా ఇప్పుడు మళ్లీ చర్చలకు వచ్చింది. ఈ మూవీ విడుదలై ఏడేళ్లు అవుతుందని గుర్తు చేశారు. ఈ మేరకు కీర్తి సురేష్ పోస్ట్.. దాని మీద నాని రియాక్షన్ వైరల్ అవుతోంది. మనం కలిసి ఏడేళ్లకు పైగానే అవుతోంది రా అంటూ నాని గురించి కీర్తి సురేష్ కామెంట్ చేసింది. ఈ ఏడేళ్లు అలా చిటికెల్ గడిచినట్టుగా అనిపిస్తోంది.. ఇంకా మనం కలిసి ఎన్నో సినిమాలు చేయాలన్నట్టుగా కీర్తి సురేష్ పోస్ట్ వేసింది. నిన్ను ఇంకా ఇంకా డిస్టర్బ్ చేస్తూనే ఉంటా అన్నట్టుగా నాని కౌంటర్లు వేశాడు. ఇక ఈ ఇద్దరి ఫన్నీ ముచ్చట్లు ఇప్పుడు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. నాని ప్రస్తుతం వరుస చిత్రాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. సరిపోదా శనివారం అంటూ మరో ప్రయోగం చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ, శ్రీకాంత్ ఓదెల అంటూ ఇలా మళ్లీ మళ్లీ తాను పని చేసిన దర్శకులతోనే సినిమాలు చేస్తున్నాడు నాని. దసరా, హాయ్ నాన్న అంటూ గత ఏడాది రెండు జానర్లతో బ్లాక్ బస్టర్ హిట్లు కొట్టేసిన సంగతి తెలిసిందే.

---

పాయల్ రాజ్‌పుత్ తన కెరీర్‌ను ఎలా మొదలు పెట్టిందో అందరికీ తెలిసిందే.మోడలింగ్, బాలీవుడ్ సీరియల్స్, పంజాబీ ఇండస్ట్రీలో సినిమాలు, ఆర్ఎక్స్ 100తో తెలుగులోకి వచ్చి ఇక్కడే స్థిరపడిపోయిన సంగతి తెలిసిందే. ఆర్ఎక్స్ 100తో పాయల్ రాజ్‌పుత్ టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది. అప్పటి వరకు పాయల్ రాజ్‌పుత్ చిన్నా చితకా చిత్రాలు, ప్రాజెక్టులు, సీరియల్స్ చేస్తూ ఎలాంటి గుర్తింపు లేకుండా నార్త్‌లో ఉండిపోయింది. కానీ ఆర్ఎక్స్ 100 సినిమాతో పాయల్ కెరీర్ మారిపోయింది. తెలుగులో ఒక్కసారిగా హాట్ హీరోయిన్‌గా ఇండస్ట్రీలో చర్చలకు దారి తీసింది. పాయల్ రాజ్‌పుత్ పేరు ఒక్కసారిగా మార్మోగిపోయింది. ఆర్ఎక్స్ 100 సినిమా పేరు మీద పాయల్‌కు లెక్కలేనంత క్రేజ్,డిమాండ్ ఏర్పడింది. ఆ తరువాత కుప్పలు తెప్పలుగా ఆఫర్లు వచ్చాయి. అయితే పాయల్ ఎన్ని సినిమాలు చేసినా కూడా మళ్లీ ఆర్ఎక్స్ 100 రేంజ్ బ్లాక్ బస్టర్ కొట్టలేదు. గత ఏడాది మంగళవారం అంటూ అజయ్ భూపతి దర్శకత్వంలో వచ్చిన సినిమాతో పాయల్ హిట్టు కొట్టింది. ఆర్ఎక్స్ 100 రేంజ్‌లో మంగళవారం హిట్టు కాకపోయినా కూడా పాయల్‌ను మళ్లీ నిలబెట్టేసింది. గ్లామర్ పరంగా, యాక్షన్ పరంగా పాయల్ రాజ్‌పుత్ మళ్లీ తన సత్తాను చాటుకుంది. అయితే పాయల్ తాజాగా తన తొలి అడుగుల్ని గుర్తు చేసుకుంది.

పాయల్ తన మొదటి ఫోటో షూట్ అనుభవాల్ని పంచుకుంది. 21 ఏళ్లకు ఈ మోడలింగ్ రంగంలోకి వచ్చిందట.. అప్పుడే తన తొలి ఫోటో షూట్ చేయించుకుందట. ఇదే ఆ ఫోటో అని కూడా నాటి లుక్‌ను షేర్ చేసింది. ఓ మ్యాగజైన్ కోసం మొదటి సారిగా ఫోటో షూట్ చేయించుకుందట. ఢిల్లీలో ఈ ఫోటో షూట్ జరిగిందట. తరువాత పాయల్ ముంబైకి షిఫ్ట్ అయిందట. ఆ తరువాత సీరియల్స్‌తో టెలివిజన్ రంగంలో కెరీర్ ప్రారంభించిందట. ఈ మేరకు పాయల్ తన ఇన్ స్టా స్టోరీలో పెట్టిన ఈ మ్యాటర్ ఇప్పుడు వైరల్ అవుతోంది. అలా బాలీవుడ్‌లో సీరియల్స్, పంజాబీ ఇండస్ట్రీలో సినిమాలు, తెలుగులో ఇప్పుడు క్రేజీ హీరోయిన్‌గా అవకా శాలు అందుకోవడం.. ఈ జర్నీ గురించి అందరికీ తెలిసిందే.

# 21 ఏళ్లకే మొదలుపెట్టా..



# శివన్నతో ఏం ప్రయోగం చేస్తాడో

కన్నడలో గత ఏడాది వచ్చిన సప్త సాగరాలు దాటి మూవీ అక్కడ మంచి విజయాన్ని నమోదు చేసింది. దీంతో ఇతర భాషల్లోకి ఈ చిత్రాన్ని డబ్ చేశారు. కానీ అంతగా ఎక్కలేదు. తెలుగులో ఈ చిత్రం అంతగా విజయాన్ని సాధించలేకపోయింది. కన్నడలో ప్రస్తుతం ఎలాంటి చిత్రాలు వస్తున్నాయో.. ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తున్నాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. గత ఏడాది అక్కడ "సప్త సాగరాలు దాటి" సైడ్ ఏ, సైడ్ బీ అంటూ బ్లాక్ బస్టర్‌లు అందుకున్నాడు దర్శకుడు హేమంత్ ఎం రావు. అక్కడ బ్లాక్ బస్టర్ హిట్ అవ్వడంతో ఈ చిత్రాలను తెలుగులోకి కూడా తీసుకొచ్చారు. కానీ అక్కడ ఆదరణ వచ్చినట్టుగా ఇక్కడ అంతగా రాలేదు. రక్షిత్ శెట్టి, రుక్మిణిల నటనకు మాత్రం ఇక్కడి ప్రేక్షకులు ఫిదా అయ్యారు.

ఇప్పుడు ఆ సినిమా దర్శకుడు తన తదుపరి ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేశాడు. కన్నడ శివన్న హీరోగా హేమంత్ ఎం రావు తన నెక్స్ట్ ప్రాజెక్ట్ చేయబోతున్నాడు. ఇక ఈ సినిమా ఫుల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్నట్లు సమాచారం. జె.ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ జె గౌడ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. సప్త సాగరాలు దాటి అంటూ ఫుల్ ఎమోషనల్ స్టోరీని చేసిన దర్శకుడు ఈ సారి మాస్ యాక్షన్ చేయబోతోన్నట్టుగా తెలుస్తోంది. కవలుదారి, భీమ సేన నల మహారాజు, సప్త సాగరాలు దాటి లాంటి డిఫరెంట్ జానర్‌లు తర్వాత హేమంత్ ఎం రావు యాక్షన్ సినిమా చేయనుండడంతో ఈ సినిమాపై మరింత హైప్ పెరిగింది. ఇక ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడించనున్నట్లు చిత్రయూనిట్ తెలిపింది. తాను నిర్మిస్తున్న మొదటి సినిమానే శివరాజ్ కుమార్ లాంటి స్టార్ట్ తో చేయడం సంతోషంగా ఉందని.



# 25 కోట్లు ?



హీరో రామ్ ప్రస్తుతం డబుల్ ఇస్మార్ట్ షూటింగ్‌లో ఉన్నాడు. పూరి జగన్నాథ్ లైగర్ ఫ్లాప్ తరువాత రామ్‌తో మళ్లీ ఇలా ఓ ప్రాజెక్ట్‌ను స్టార్ట్ చేశాడు. అసలు రామ్, పూరి ఇద్దరూ కూడా ఒకే లైన్‌లో ఉన్నారు. సరైన హిట్టు కొట్టేందుకు నానా కష్టాలు పడుతున్నారు. సినిమాలు బాగా ఆడి.. థియేట్రికల్ రన్ పరంగా డిస్ట్రిబ్యూటర్లకు లాభాలు తెచ్చి పెడుతుంటే ఆ ప్రాజెక్టులు బాగానే సేఫ్ అయినట్టు. నిర్మాతలు కూడా అలాంటి సినిమాలు తీసేందుకు ఇష్టపడుతుంటారు. అసలే ఇప్పుడు భారీ బడ్జెట్ చిత్రాలు తీసి చేతులు కాల్చుకుంటున్నారు. కాంబినేషన్లు అంటూ వెంట తిరిగి చివరకు డిజాస్టర్లను తీస్తున్నారు. అదే కంటెంట్ మీద నమ్మి, తక్కువ బడ్జెట్‌లో ఎన్నో వండర్లు క్రియేట్ చేస్తున్నారు కొంత మంది. ఇక ఇప్పుడు హీరోల రెమ్యూనరేషన్‌ల మీద మళ్లీ చర్చలు జరుగుతున్నాయి. చిరంజీవి వరుసగా ఆచార్య, భోళా శంకర్ అంటూ డిజాస్టర్లు ఇచ్చాడు. ఈ క్రమంలో చిరంజీవి తన రెమ్యూనరేషన్ మీద చర్చలు జరిగాయి. కాస్త వెనక్కి తిరిగి ఇచ్చాడని చెబుతుంటారు. నిర్మాత అనిల్ సుంకర అయితే చిరంజీవికి ఇంకా కొంత బ్యాలెన్స్ ఉన్నా కూడా ఆయన వద్దని చెప్పారంటూ బహిరంగంగానే ప్రకటించేశారు. అలా సినిమా ఫ్లాపులు అయితే ఆదుకునే హీరోలున్నారు. హీరోలు తమ గత చిత్రాల ఫలితాలు, మార్కెట్ స్థాయి, బిజినెస్ లెక్కలను బేరీజు వేసుకుని రెమ్యూనరేషన్ తీసుకుంటే ఎవరికీ ఏ బాధ ఉండదు. కానీ హీరో రామ్ మాత్రం ఇప్పుడు కోట్ చేస్తున్న రెమ్యూనరేషన్ చూసి ఓ నిర్మాత భయపడిపోయాడట. ఓ ప్రాజెక్ట్ చేయాలని ప్రయత్నిస్తూ.. ఆ రేంజ్ రెమ్యూనరేషన్ ఇచ్చుకోలేమని వదిలేశాడట.

అసలే రామ్‌కు ఇప్పుడు సరైన హిట్టు లేదు. పైగా రొటీన్ సినిమాలు ఆడటం లేదు. ఇస్మార్ట్ శంకర్ తరువాత చేసిన చిత్రాలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చిన్న చిత్రాలు వచ్చినవే వంద కోట్ల గ్రాస్‌ను కొడుతున్నాయి. కానీ రామ్ చిత్రం ఇంత వరకు ఈ రేంజ్ కలెక్షన్లను సాధించలేదు. చివరగా వచ్చిన స్కంద ఎంతగా ట్రోలింగ్‌కు గురైందో అందరికీ తెలిసిందే. ఇప్పుడు ఈ సినిమా ట్రోలర్లకు స్టఫ్‌లా మారింది. బాలయ్య,నాగ్ వంటి వారు కూడా వారి వారి మార్కెట్లకు తగ్గ రెమ్యూనరేషన్ తీసుకుంటారని సమాచారం. పది నుంచి పదిహేను కోట్లు తీసుకుంటారని టాక్. చిరంజీవి, మహేష్ బాబు, ప్రభాస్, బన్నీ, రామ్ చరణ్, ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్ ఇలా అందరూ కూడా యాభై నుంచి వంద కోట్ల వరకు తీసుకుంటున్నట్టుగా తెలుస్తోంది. రామ్ అయితే ఇప్పుడు ఏకంగా రూ. 25 కోట్లు అడిగేస్తున్నాడట. అందుకే ఓ పెద్ద నిర్మాత, ఓ కమర్షియల్ డైరెక్టర్‌తో సినిమా తీయాలని, అది కూడా రామ్‌తో అనే చర్చలు వచ్చినప్పుడు ఈ రెమ్యూనరేషన్ తెలిసి వద్దనుకున్నాడట.

# ఆ రెండు పథకాల్లో పెట్టుబడితో బోలెడంత పన్ను ఆదా



పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది రిటైర్మెంట్ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు పన్ను ఆదా చేయడానికి సాంప్రదాయ పెట్టుబడిదారులకు ఒక మంచి ఎంపిక. 2024 జనవరి-మార్చిత్రైమాసికానికి పీపీఎఫ్ వడ్డీ రేటు 7.1 శాతంగా ఉంది. అధిక రాబడిని అందించడంతో పాటు ఆదాయపు పన్ను తగ్గింపులను కూడా అందిస్తుంది. అలాగే పీపీఎఫ్ మాదిరిగానే మెరుగైన రాబడి, ఇతర ప్రయోజనాలను అందించే వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ అనువైన ఎంపికగా ఉంటుంది. డబ్బుకు లోకం దాసోహం అనేది అందరికీ తెలిసిన విషయమే. ఈ నేపథ్యంలో ప్రజలు పొదుపుపై ఆసక్తి పెంచుకోవాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు. ముఖ్యంగా ఉద్యోగస్తులైతే నెలవారీ చెల్లింపులతో వచ్చే వివిధ పథకాల్లో పెట్టుబడి పెడతానికి ఇష్టపడుతున్నారు. పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ అనేది రిటైర్మెంట్ కోసం ప్లాన్ చేస్తున్నప్పుడు పన్ను ఆదా చేయడానికి సాంప్రదాయ పెట్టుబడిదారులకు ఒక మంచి ఎంపిక. 2024 జనవరి-మార్చిత్రైమాసికానికి పీపీఎఫ్ వడ్డీ రేటు 7.1 శాతంగా ఉంది. అధిక రాబడిని అందించడంతో పాటు ఆదాయపు పన్ను తగ్గింపులను కూడా అందిస్తుంది. అలాగే పీపీఎఫ్ మాదిరిగానే మెరుగైన రాబడి, ఇతర ప్రయోజనాలను అందించే వాలంటరీ ప్రావిడెంట్ ఫండ్ అనువైన ఎంపికగా ఉంటుంది. అయితే వీపీఎఫ్ పథకం అందరికీ అందుబాటులో ఉండదు. ఈ నేపత్యంలో వీపీఎఫ్‌తో పీపీఎఫ్ మధ్య ఉన్న ప్రధాన తేడాలతో పాటు ఆ పథకాల ప్రయోజనాలను తెలుసుకుందాం. భారతదేశంలో ఎవరైనా పీపీఎఫ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. యాక్టివ్ ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ (ఈపీఎఫ్) ఖాతాను కలిగి ఉన్న, క్రమం తప్పకుండా ఈపీఎఫ్‌కి విరాళాలు అందించే వేతన ఉద్యోగులు మాత్రమే వీపీఎఫ్ డబ్బును పెట్టుబడి పెట్టవచ్చు. వీపీఎఫ్ అంటే మీ ఈపీఎఫ్ ఖాతా పొడిగింపుగా ఉంటుంది. ఇది స్వచ్ఛందంగా ఉన్నందున వీపీఎఫ్‌కు సంబంధించిన సహకారం ఈపీఎఫ్ 12 శాతం తప్పనిసరి సహకారం కంటే ఎక్కువగా ఉంటుంది. పీపీఎఫ్ విషయానికి వస్తే కేవలం రూ. 100తో పీపీఎఫ్ ఖాతాను తెరవవచ్చు.

# జీడీపీలో 2% వెచ్చిస్తే 1.1 కోట్ల ఉద్యోగాల సృష్టి

న్యూఢిల్లీ: భారత స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) విలువలో 2 శాతాన్ని నేరుగా ప్రజా సంరక్షణ సేవలపై వెచ్చించడం వల్ల 1.1 కోట్ల ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉంటుందని, ఈ ఉద్యోగాల్లో 70% వరకు మహిళలకే లభిస్తాయని ఫిక్కీ లేడిస్ ఆర్గనైజేషన్ (ఎఫ్ఎల్ఓ) రూపొందించిన ఓ నివేదిక వెల్లడించింది. భారత్‌లో సంరక్షణ సేవల రంగంలో మార్పునకు ప్రధానంగా 5 అంశాలు- సెలవుల విధానాలు, సంరక్షణ సేవలకు రాయితీలు, సంరక్షణ మౌలిక వసతులపై పెట్టుబడులు, సంరక్షణ సేవల సిబ్బందికి నైపుణ్యాల శిక్షణ, నాణ్యతా విధానాలపై దృష్టి సారించాలని నివేదిక సూచించింది. 'ప్రసూతి సెలవులు, మాతృత్వ- పితృత్వ సెలవు విధానాల్లో సవరణ, సంరక్షణ పని ప్రోత్సాహక సెలవు, సులభ పని విధాన ఎంపిక అవకాశాలు' తదితరాల కోసం ఎంఎస్ఎమ్ఈలు, అంకుర సంస్థలకు ఆర్థిక సహకారం అందించే అంశాన్ని కార్మిక, ఉద్యోగకల్పన మంత్రిత్వ శాఖ పరిశీలించాలి. దీని వల్ల ఉద్యోగ యాజమాన్య సంస్థలు లింగ వ్యత్యాసాలు లేని సంరక్షణ పని సెలవు విధానాన్ని పాటించేలా, సులభ పని విధాన అవకాశాలను కల్పించేలా ప్రోత్సహించినట్లు అవుతుందని ఎఫ్ఎల్ఓ వివరించింది. ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వ సంస్థలు, పరిశ్రమ సంఘాల మధ్య సమన్వయం అవసరమని తెలిపింది.'2030 కల్లా సంరక్షణ సేవల రంగం 47.5 కోట్ల ఉద్యోగాలను సృష్టించగలదని అంతర్జాతీయ కార్మిక సంస్థ చెబుతోంది. ముఖ్యంగా భారత్ విషయానికొస్తే.. జీడీపీలో 2 శాతాన్ని ఈ రంగంపై వెచ్చిస్తే 1.1 కోట్ల ఉద్యోగావకాశాలు లభిస్తాయి. ఇందులో సుమారు 70 శాతం వరకు మహిళలకే లభిస్తాయ'ని నివేదిక తెలిపింది. భారత్‌లో సంరక్షణ సేవల రాయితీలు, ప్రోత్సాహకాలు మిషన్ శక్తి లాంటి ప్రభుత్వ పథకాల ద్వారా అందిస్తున్నారు. మహిళల భద్రత, సాధికారికతే లక్ష్యంగా మిషన్ శక్తి పథకం పనిచేస్తోంది. ఈ పథకాలను విస్తరించడం వల్ల శిశు సంరక్షణ, వృద్ధుల సంరక్షణ, దీర్ఘకాల సంరక్షణ సేవలకు విస్తృత ఆర్థిక సహకారం లభించే అవకాశం ఉ



ంటుంది. ముఖ్యంగా గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లోని వారికి ప్రయోజనం ఉంటుంది. చెల్లింపుల సంరక్షణ సేవల ప్రాధాన్యాన్ని వివరిస్తూ.. ఈ రంగాన్ని క్రమబద్ధీకరించాలని, వ్యవస్థీకరించాలని నివేదిక సూచించింది. ఈ రంగంలో మరింత మంది నైపణ్య సిబ్బంది అవసరమని, మరిన్ని విధానాలు, సహేతుక నిబంధనలు అవసరమని తెలిపింది.

# ఫేస్‌బుక్‌పై సంచలన ఆరోపణలు...!



**న్యూఢిల్లీ :** మార్క్ జుకర్‌బర్గ్ నేతృత్వంలోని ఫేస్‌బుక్‌పై సంచలన ఆరోపణలకు సంబంధిచిన పత్రాలు బయటకొచ్చాయి. స్నాప్‌చాట్, యూట్యూబ్, అమెజాన్ వంటి ప్రత్యర్థి ప్లాట్‌ఫామ్‌ల యూజర్లపై ఫేస్‌బుక్ స్నూపింగ్ (అనైతిక విశ్లేషణ) చేసినట్లు ఆరోపిస్తూ కాలిఫోర్నియాలోని ఫెడరల్ కోర్టు కొత్త పత్రాలను విడుదల చేసింది. 'టెక్ క్రంచ్' కథనం ప్రకారం.. స్నాప్‌చాట్ యాప్‌కి, తమ సర్వర్‌లకు మధ్య నెట్‌వర్క్ ట్రాఫిక్‌ను అడ్డగించడానికి, డీక్రిప్ట్ చేయడానికి ఫేస్‌బుక్ 2016లో 'ప్రాజెక్ట్ ఘోస్ట్‌బస్టర్స్' అనే రహస్య కార్యక్రమాన్ని ప్రారంభించింది. కోర్టు పత్రాల ప్రకారం.. యూజర్ బిహేవియర్‌ను అర్థం చేసుకోవడానికి, స్నాప్‌చాట్‌పై ప్రయోజనాన్ని పొందేందుకు ఫేస్‌బుక్ ఈ చొరవను రూపొందించింది. ఈ పత్రాల్లో రహస్య ప్రాజెక్ట్ గురించి ప్రస్తావించిన ఫేస్‌బుక్ అంతర్గత ఈమెయిల్‌లు కూడా ఉన్నాయి. 2016 జూన్ 9 నాటి అంతర్గత ఈమెయిల్‌లో ఫేస్‌బుక్ సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ స్నాప్‌చాట్‌లో ఎన్‌క్రిప్టెడ్ ట్రాఫిక్ ఉన్నప్పటికీ దానిలో విశ్లేషణలను పొందాలని ఉద్యోగులను ఆదేశించినట్లుగా ఉంది. దీంతో నిర్దిష్ట సబ్‌డొమైన్‌ల ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడానికి 2013లో ఫేస్‌బుక్ ద్వారా పొందిన వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ 'ఒనావో'ను ఉపయోగించాలని ఫేస్‌బుక్ ఇంజనీర్లు ప్రతిపాదించారు. ఒక నెల తర్వాత, వారు ఐవోఎస్, ఆండ్రాయిడ్ ప్లాట్‌ఫారమ్‌లలో ఇన్‌స్టాల్ చేయగల ప్రతిపాదన కిట్‌లను అందించారు. ఈ ప్రాజెక్ట్‌ను అమెజాన్, యూట్యూబ్ యూజర్ల డేటా కోసం విస్తరించారు. సీనియర్ ఎగ్జిక్యూటివ్‌ల బృందంతో పాటు దాదాపు 41 మంది న్యాయవాదులు ప్రాజెక్ట్ ఘోస్ట్‌బస్టర్స్‌లో పనిచేశారు. ఒనావోను ఉపయోగించడానికి ఫేస్‌బుక్ టీనేజర్‌లకు రహస్యంగా డబ్బు చెల్లిస్తోందని దర్యాప్తులో వెల్లడైన తర్వాత, ఫేస్‌బుక్ 2019లో ఒనావోను మూసివేసింది.

# పీఎఫ్‌తో అధికంగా పన్ను ఆదా చేసుకోవచ్చు..




ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్లు ఫైల్ చేయడానికి తుది గడువు సమీపిస్తోంది. మార్చి 31లోపు పన్ను చెల్లింపుదారులు ఈ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అందరూ పన్ను ఆదా చేసే పథకాల కోసం వెతుకుతుంటారు. చాలా పథకాలు మార్కెట్లో అందుబాటులో ఉన్నప్పటికీ.. సంప్రదాయ పెట్టుబడి పథకం, ఉద్యోగులందరికీ తప్పనిసరిగా ఉండే ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్(ఈపీఎఫ్) అధిక ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. నిజానికి ఈ పథకం ఉద్యోగులు పదవీవిరమణ కోసం ఉద్దేశించినది. అయినప్పటికీ ఇది పన్ను ఆదా చేయడంలో ఉద్యోగులకు సాయపడుతుంది. ఈ నేపత్యంలో దీనికి ఈపీఎఫ్ కు సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు తెలుసుకుందాం.. ఎంప్లాయీ ప్రావిడెంట్ ఫండ్ అనేది పదవీ విరమణ కోసం అధిక మొత్తంలో నగదు సమకూర్చుకునేందుకు ఉపయోగపడే పథకం. ఇది 1952లో ఉద్యోగుల ప్రావిడెంట్ ఫండ్స్ చట్టం రూపంలో అమలులోకి వచ్చింది. ప్రస్తుతం దీనిని ఉద్యోగుల భవిష్య నిధి సంస్థ (ఈపీఎఫ్ఓ) నిర్వహిస్తోంది. ఈపీఎఫ్ పథకంలో, ఉద్యోగులు ప్రతి నెలా వారి ప్రాథమిక ఆదాయంలో 12% విరాళంగా అందించాలి. అలాగే వారి యజమాని ఈ మొత్తానికి సరిసమానంగా వారు ఖాతాలో జమచేస్తారు. మీరు పదవీ విరమణ చేసినప్పుడు, మీరు వడ్డీతో సహా మొత్తం మొత్తాన్ని ఒకేసారి అందుకుంటారు. ఈపీఎఫ్ చాలా తక్కువ-రిస్క్ పెట్టుబడిగా పరిగణిస్తారు. ఎందుకంటే ఇది భారత ప్రభుత్వంచే నిర్వహించబడుతుంది. ఇది స్థిరమైన రాబడికి హామీ ఇస్తుంది. యజమాని సహకారంలో దాదాపు 8.33% ఎంప్లాయీ పెన్షన్ స్కీమ్ (ఈపీఎస్)కి కేటాయిస్తారు. ఉదాహరణకు, మీ నెలవారీ ప్రాథమిక జీతం రూ. 1,00,000 అయితే మీరు ఈపీఎఫ్ కి చెల్లించే కాంట్రిబ్యూషన్ రూ. 12,000 (మీ ప్రాథమిక జీతంలో 12%). దీని నుంచి మీరు పన్ను ఆదా చేసుకోవచ్చు. అదెలా అంటే మీరు సెక్షన్ 80సీ కింద సంవత్సరానికి రూ. 1,44,000 (12 x రూ. 12,000) తగ్గింపును క్లెయిమ్ చేయవచ్చు. తద్వారా ఈపీఎఫ్ సభ్యులకు ఆధారపడదగిన రిటైర్మెంట్ ఫండ్ మూలాన్ని అందించడమే కాకుండా, పన్ను ప్రయోజనాలను కూడా అందిస్తుంది. అదే విధంగా సెక్షన్ 80సీ కిందే దీనిలో వచ్చే వడ్డీని కూడా పన్ను రహితంగా పొందొచ్చు. రూ. 1,50,000 వరకూ పన్ను రహిత వడ్డీని పొందొచ్చు. ఉదాహరణకు, మీ నెలవారీ ప్రాథమిక జీతం రూ. 1,00,000 అయితే మీరు ఈపీఎఫ్ కి చెల్లించే కాంట్రిబ్యూషన్ రూ. 12,000 (మీ ప్రాథమిక జీతంలో 12%). దీని నుంచి మీరు పన్ను ఆదా చేసుకోవచ్చు.


# ఎస్‌బీఐ కార్డులు ఉపయోగిస్తున్నారా...?

న్యూఢిల్లీ: దేశంలోనే అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంక్ అయిన ఎస్‌బీఐ తమ ఖాతాదారులకు ఒక బ్యాడ్ న్యూస్ చెప్పింది. ఎస్‌బీఐ కార్డులపై ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఏ బ్యాంక్ అయిన తమ ఖాతాదారులకు అందించే కార్డులపై ఛార్జీలు వసూలు చేస్తుందనే విషయం తెలిసిందే. ఈ ఛార్జీలను బ్యాంకులు ఏడాదికి ఒకసారి అకౌంట్ హోల్డర్స్ నుంచి వసూలు చేస్తాయి. అయితే తాజాగా ఈ ఛార్జీలను పెంచుతూ ఎస్‌బీఐ నిర్ణయం తీసుకుంది. కొన్ని డెబిట్ కార్డులకు సంబంధించిన వార్షిక మెయింటెనెన్స్ ఛార్జీలను పెంచుతున్న ఎస్‌బీఐ అధికారికంగా ప్రకటించింది. పెంచిన ఈ ఛార్జీలు ఏప్రిల్ 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్నాయి. ఇందులో భాగంగా ఎస్‌బీఐ క్లాసిక్, సిల్వర్, గ్లోబల్, కాంటాక్ట్‌లెస్ డెబిట్ కార్డులపై ఛార్జీలను ఏకంగా రూ. 75 పెంచేసింది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీ రూ. 125తో పాటు అదనంగా జీఎస్టీ ఉండగా ప్రస్తుతం దీనిని రూ. 200లతో పాటు జీఎస్టీకి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఇక యువ, గోల్డ్, కాంబో డెబిట్ కార్డ్, మై కార్డ్ (ఇమేజ్ కార్డ్) వాంటి వాటిపై ఏకంగా 50 శాతం మేర ఛార్జీలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం ఈ కార్డులపై వార్షిక ఛార్జీలు రూ. 175ం జీఎస్టీగా ఉండగా, ప్రస్తుతం రూ.




250ం జీఎస్టీకి పెంచచారు. వీటితో పాటు ప్లాటినమ్ డెబిట్ కార్డు ఛార్జీలను కూడా పెంచేశారు. వీటిపై యాన్యువల్ ఛార్జీలను 30 శాతం పెంచారు. ప్రస్తుతం వీటిపై ఏడాదికి రూ. 250 ప్లస్ జీఎస్టీగా ఉండగా, రూ. 325కి పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ఎస్‌బీఐ ప్రైడ్ ప్రీమియమ్ బిజినెస్ డెబిట్ కార్డు వంటి వాటి ప్రీమియం కార్డుల ఛార్జీల్ని రూ. 350 ప్లస్ జీఎస్టీ నుంచి రూ. 425 ప్లస్ జీఎస్టీగా నిర్ణయించింది.

# ఎఫ్‌డీల్లో పెట్టుబడితో రాబడితో పాటు నష్టాలెన్నో..!



ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. భారతదేశంలో చాలా మంది కష్టపడి సంపాదించిన సొమ్మును నమ్మకమైన రాబడి కోసం ఫిక్స్ డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతున్నారు. అయితే ఎఫ్‌డీలను మన సొమ్ముకు ఎంత భద్రతనిస్తాయో? అంతేస్థాయిలో నష్టాలు తీసుకొస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ముఖ్యంగా ద్రవ్యోల్బణం వల్ల ఎఫ్‌డీలు పెద్ద ముప్పును ఎదుర్కొంటాయని స్పష్టం చేస్తున్నారు. ద్రవ్యోల్బణం వల్ల 20 సంవత్సరాల వ్యవధిలో మన ఎఫ్‌డీలపై 60 శాతం రాబడిని తగ్గించవచ్చని నిపుణులు అంటున్నారు. ఎఫ్‌డీలు స్థిరత్వం, హామీతో కూడిన రాబడిని అందిస్తున్నప్పటికీ అవి ద్రవ్యోల్బణానికి సంబంధించిన ప్రభావాలకు అతీతం కావని గమనించాలని నిపుణులు సూచిస్తున్నారు. పదవీ విరమణ తర్వాత స్థిరమైన ఆదాయం కోసం తరచుగా ఎఫ్‌డీలపై ఆధారపడే సీనియర్ సిటిజన్లకు ఇది ఒక ప్రత్యేక సవాలుగా మారుతుందని హెచ్చరిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎఫ్‌డీల పెట్టుబడితో వచ్చే రిస్క్‌ల గురించి మరిన్ని వివరాలను తెలుసుకుందాం. ఎఫ్‌డీల మన సొమ్ముకు మంచి భద్రతను అందిస్తున్నా వాటి రాబడులు ద్రవ్యోల్బణం ద్వారా గణనీయంగా తగ్గుతాయి.

## దేశంలో డాలర్ బిలియనీర్లు 271..

# 2024 హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్ విడుదల



**ముంబై :** గత ఏడాది దేశంలో కొత్తగా 94 మంది డాలర్ బిలియనీర్లు అవతరించారని హురున్ తాజా జాబితాలో తేలింది. అమెరికా తర్వాత ఈ స్థాయిలో మరే దేశంలోనూ పెరగకపోవడం గమనార్హం. దీంతో భారత్‌లో మొత్తం డాలర్ బిలియనీర్ల సంఖ్య 271కి చేరింది. ఈ క్రమంలోనే దేశంలోని బిలియనీర్ల దగ్గరున్న సంపద విలువ లక్ష కోట్ల డాలర్లపైనేనని మంగళవారం విడుదలైన '2024 హురున్ గ్లోబల్ రిచ్ లీస్ట్' స్పష్టం చేసింది. ఇక ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా టెస్లా చీఫ్ ఎలాన్ మస్క్ 231 బిలియన్ డాలర్లతో ఉన్నారు. రెండో స్థానంలో అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 185 బిలియన్ డాలర్లతో నిలిచారు. భారత్ నుంచి టాప్-10లో రిలయన్స్ ఇండస్ట్రీస్ అధిపతి ముకేశ్ అంబానీ ఉన్నారు. 115 బిలియన్ డాలర్లతో 10వ స్థానంలో స్థిరపడ్డారు. అదానీ గ్రూప్ సారథి గౌతమ్ అదానీ 15వ స్థానంలో ఉన్నారు. ప్రపంచవ్యాప్తంగా 3,279 మంది డాలర్ బీలియనీర్లున్నారు. 2023లో ముకేశ్ అంబానీ సంపద వి లువ గతంతో పోల్చితే ఏకంగా 40 శాతం ఎగిసింది. 2022తో చూస్తే నిరుడు 33 బిలియన్ డాలర్లు పెరిగి 115 బిలియన్ డాలర్లుగా ఉన్నది.

# బీహార్‌లో కుదిరిన మహాగట్బంధన్ పొత్తు



బీహార్‌లో లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి తమ మధ్య కుదరిని సీట్ల పంపకం ఒప్పందం కుదరినట్లు మహాగట్బంధన్ శుక్రవారం ప్రకటించింది. రాష్ట్రంలోని 40 లోక్‌సభ స్థానాలలో లాలూ ప్రసాద్ సారథ్యంలోని ఆర్‌జెడి 26 స్థానాలలో పోటీ చేయనున్నది. కాంగ్రెస్ పార్టీ 9 స్థానాలలో పోటీ చేస్తుంది. వామపక్షాలకు ఐదు స్థానాలు కేటాయించారు. కటిహార్, కిషన్‌గంజ్, సాట్నా సాహిబ్, ససరం, భగల్‌పూర్, వెస్ట్ చంపారన్, ముజఫర్‌పూర్, సమస్తిపూర్, మహరాజ్‌గంజ్ సీట్లను కాంగ్రెస్‌కు కేటాయించగా బెగుసరాయ్, ఖగారియా, ఆర్, కరాకట్, నలంద సీట్లను వామపక్షాలకు కేటాయించారు. మిగిలిన 26 స్థానాలలో ఆర్‌జెడి తన అభ్యర్థులను బరిలోకి దించుతుంది. బీహార్‌లోని 40 లోక్‌సభ స్థానాలకు ఏడు దశలలో పోలింగ్ జరగనున్నది. జూన్ 4న కౌంటింగ్ జరగనున్నది. 2019 లోక్‌సభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ఒకే ఒక్క స్థానాన్ని గెలుచుకోగా ఆర్‌జెడి, వామపక్షాలు బోణీ కొట్టలేకపోయాయి. బిజెపి, జెడియులతో కూడిన ఎన్‌డిఎ కూటమి 2019 ఎన్నికలలో క్లీన్ స్వీప్ చేశాయి. బిజెపికి 17, జెడియు 16 సీట్లు లభించాయి. బిజెపికి 24 శాతం ఓట్ల శాతం దక్కగా జెడియుకు 22.3 శాతం ఓట్లు లభించాయి. అవిభక్త ఎల్‌జెపి ఆరు స్థానాలను గెలుచుకుని 8 శాతం ఓట్లను సాధించింది. కాంగ్రెస్‌కు కేవలం 7.9 శాతం ఓట్లు మాత్రమే లభించాయి.

# రూ. 11 కోట్ల బకాయిలు చెల్లించండి - సిపిఐకి ఐటి నోటీసులు



న్యూఢిల్లీ: కాంగ్రెస్ పార్టీకి నోటీసులు జారీచేసిన రోజే ప్రతిపక్ష ఇండియా కూటమిలో మరో భాగస్వామ్య పక్షమైన సిపిఐకి కూడా ఆదాయం పన్ను శాఖ(ఐటి) శుక్రవారం నోటీసులు జారీచేసింది. గత కొన్ని సంవత్సరాలుగా ఐటి రిటర్న్‌లు దాఖలు చేస్తున్న సమయంలో పాత పాన్ కార్డునే ఉపయోగిస్తున్నందుకు రూ. 11 కోట్ల బకాయిలు చెల్లించాలంటూ సిపిఐకి ఐఇటి శాఖ నోటీసులు జారీచేసింది. ఈ విషయాన్ని వర్గాలు శుక్రవారం వెల్లడించాయి. ఐటి అధికారులు జారీచేసిన నోటీసులను సవాలు చేసేందుకు న్యాయవాదులను సిపిఐ నాయకత్వం సంప్రదిస్తోందని వర్గాలు తెలిపాయి. పాత పాన్ కార్డు వాడకంలో జరిగిన పన్ను వ్యత్యాసాలకు జరిమానాలు, వడ్డీతోసహా కలిపి బకాయిల కింద రూ. 11 కోట్లు చెల్లించాలని ఐటి శాఖ సిపిఐకి నోటీసులు జారీచేసిందని వారు చెప్పారు. ఈ విషయమై న్యాయ సలహా కోసం న్యాయవాదులను సంప్రదిస్తున్నట్లు సిపిఐ సీనియర్ నాయకుడు ఒకరు తెలిపారు. ఇదిలా ఉండగా గడచిన 72 గంటల్లో తనకు ఐటి శాఖ నుంచి 11 నోటీసులు అందిచనట్లు తృణమూల్ కాంగ్రెస్ నాయకుడు సాకేత్ గోఖలే శుక్రవారం వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు ప్రతిపక్షాన్ని ఆర్థికంగా క్రుంగదీయడానికి బిజెపి పన్ను ఉగ్రవాదానికి పాల్పడుతోందని కాంగ్రెస్ ఆరోపిస్తోంది.

# బీఆర్ఎస్ కు మరో షాక్

## కాంగ్రెస్ లో చేరిన మాజీ మేయర్...



నిజామాబాద్ : ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పాలన అందిస్తున్న రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ లో చేరానని మాజీ మేయర్ ఆకుల సుజాత శ్రీశైలం తెలిపారు. అకుంఠిత దీక్షాప రులు.. పట్టు వదలని విక్రమార్కులు... తెలంగాణ ప్రజల పరిపూర్ణ దీవెనలు కలిగి ఉన్న ప్రజా సేవకులు.. ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి పాలనకు ఆకర్షితులై నిజామాబాద్ నగర బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్లు, నాయకులతో కలిసి తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నారు. శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సమక్షంలో మాజీ మేయర్ ఆకుల సుజాత ఆధ్వర్యంలో మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ ముఖ్య నాయకులు కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. మాజీ కార్పొరేటర్ కెప్టెన్ తేజస్విని శ్రీనివాస్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కోఆప్షన్ సభ్యులు టి చంద్రకళ, అంత రెడ్డి లతా దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ లు వై.గంగామణి నరేందర్ గౌడ్, గోపు సుగుణ లక్ష్మణ్, పుప్పాల విజయ బాజన్న, శ్రీహరి నాయక్, మాజీ కార్పొరేటర్ పంచ రెడ్డి సూరి, మాజీ కార్పొరేటర్ పోతుల పురుషోత్తం, జెండా బాలాజీ, ఆలయ మాజీ చైర్మన్ ముత్యాల ప్రకాష్, 6వ డివిజన్ అధ్యక్షులు చిన్నంగారి గంగారెడ్డి, రియల్ ఎస్టేట్ అధ్యక్షులు ఎద్దండి మధుసూదన్ రెడ్డి, మావూరి పెద్దులు, సలేందర్ బాబురావు, జాగృతి నాయకులు చింతకాయల రంజిత అపర్ణ, మాజీ పురం సభ్యులు ఎలదండి కృష్ణ, డివిజన్ అధ్యక్షులు మాకు రవి, గంగస్థాన్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు రమేష్, బీసీ ఎంప్లాయిస్ జిల్లా అధ్యక్షులు వీర్ కుమార్ లు కాంగ్రెస్ కండువా కప్పు కున్నారు.

# ఇండియా కూటమిలో చేరమన్నా... కెసిఆర్ వినలేదు : కేకే

హైదరాబాద్: బీఆర్ఎస్ నుంచి పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు... బీజేపీ, కాంగ్రెస్ పార్టీల్లోకి జంప్ అవుతున్నారు. తాజాగా బీఆర్ఎస్ ముఖ్య నేతలు రాజ్యసభ ఎంపీ కే కేశవరావు, ఎమ్మెల్యే కడియం శ్రీహరి బీఆర్ఎస్ వీడీ కాంగ్రెస్‌లో చేరాలని నిర్ణయించుకున్నారు. ఈ నేపథ్యంలో ఇవాళ కె.కేశరావు మీడియాతో మాట్లాడుతూ.. తాను 55 ఏళ్లుగా కాంగ్రెస్‌లో ఉన్నానని, కాంగ్రెస్ నుంచి నాలుగు రాష్ట్రాలకు ఇన్‌ఛార్జ్‌గా ఉన్నానని పేర్కొన్నారు. తనను సీడబ్ల్యూసీ సభ్యుడిగా చేసింది కాంగ్రెస్సేనని అన్నారు. మొదటగా 1998లో తెలంగాణ కోసం 40 మంది ఎమ్మెల్యేలతో సోనియాగాంధీ కి తెలంగాణ కోసం లెటర్ ఇచ్చామన్నారు. తెలంగాణ కోసం కాంగ్రెస్ ఎంపీలుగా ఎంతగానో పోరాడారని, తెలంగాణ ఉద్యమం ప్రజల్లో ఉన్నప్పుడు బీఆర్ఎస్‌లో చేరాలనే ప్రతిపాదన వచ్చిందని కె.కేశవరావు అన్నారు . 55 ఏళ్ల తర్వాత బీఆర్ఎస్‌లో చేరానని, పార్లమెంట్‌లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందాలంటే ఎక్కువ మంది ఎంపీలు అవసరమన్నారు.



కొన్ని కారణాల వల్ల ఆ రోజు బీఆర్ఎస్‌కు వెళ్లినట్లు తెలిపారు. అయితే.. నిన్న కేసీఆర్‌ను కలిశానని, మీరు పార్టీ ని విడిచి పోవద్దు అన్నారని, తీర్థయాత్ర ముగిసింది అనుకుంటున్నానని, ఇప్పుడు నా సొంత పార్టీకి వస్తున్నానన్నారు. ఈ పార్టీలోనే నా తుది శ్వాస వరకు ఉంటానని, బీఆర్ఎస్‌ను కాంగ్రెస్ లో విలీనం చేస్తాను అని కేసీఆర్ నా ముందే సోనియాగాంధీ కి చెప్పారని, కానీ ఆయన విలీనం చేయలేదన్నారు. నేను కాంగ్రెస్ లో ఉన్నప్పుడు 64 సార్లు రాజ్యసభ సమావేశాలకు వెళ్ళానని, బీఆర్ఎస్ నుంచి 16 సార్లు మాత్రమే వెళ్ళానని, కాంగ్రెస్ తో పాటు ఇండియా కూటమిలోకి వెళ్లాలని కేసీఆర్‌కు చెప్పానని, కానీ కేసీఆర్ మాత్రం తన మాట వినలేదన్నారు.

# సిఎం రేవంత్‌రెడ్డివి ఊసరవెల్లి మాటలు: ఈటెల

హైదరాబాద్: రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఊసరవెల్లి మాటాలు మాట్లాడుతున్నారని, మొదటిసారి వచ్చినప్పుడు ప్రధాని మోడీని మాపెద్దన్న అని ప్రస్తుతం మోడీ గిడి అంటూ అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి ఈటల రాజేందర్ దుయ్య బట్టారు. శుక్రవారం మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం బిజెపి కార్యకర్తలు సమావేశంలో మాట్లాడుతూ సిఎం రేవంత్ నువ్వు చిన్న మనిషివి, అధికారం మీ అమ్మ నాన్న ఇచ్చింది కాదని, బిఆర్ఎస్ నేత కెసిఆర్‌ను ఓడగొట్టడానికి ప్రజలు ఇచ్చిందని, ప్రధాని మోడీని విమర్శించిన వారు ఏమైపోయారో చూశామని, నీకు అదే గతిపడుతుందన్నారు. ఇటీవల జరిగిన చిన్న ఎన్నికలు అని కాంగ్రెస్‌కు వేశామని, ఇప్పుడు పెద్ద ఎన్నికలు మోడీకే వేస్తాం అంటున్నారని పేర్కొన్నారు. నియోజకవర్గంలో ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటు ఉందో లేదో యువత చెక్ చేసుకోవాలని, తప్పకుండా ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. సుస్థిర, సుసంపన్న, శాంతియుత పాలన కావాలంటే మోడీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. వరంగల్ సీటు ఇస్తా అంటే వద్దు అని పారిపోతున్నారని, బిఆర్ఎస్ మొన్నటి వరకు అన్నింటిలో నంబర్ వన్ అని చెప్పుకున్నారని, కానీ ఇప్పుడు పోటీ చేయడానికి నాయకులు దిక్కులేరని ఎద్దేవా చేశారు. ఇటీవల గెలిచిన నాయకులంతా వరుసగా జారిపోతున్నారని, మూడోసారి బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు, నాతో పాటు టిఆర్ఎస్‌లో పనిచేసిన నాయకులు తెలంగాణ అభివృద్ధి కోసం, దేశాభివృద్ధికి బిజెపికి ఓటు వేయాలన్నారు. కాంగ్రెస్ పుట్టిన యూపీలోనే నీకు అడ్రస్ లేక వేరే సీట్లో గెలిచారని, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేస్తే దేనికంటే దానికి సిద్ధమని సవాల్ విసిరారు. మల్కాజిగిరి నరేంద్రమోడీ గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గమని, ఈ ప్రజల ప్రేమకు ముగ్ధులు అయ్యారని నాగర్ కర్నూల్, జగిత్యాలలో చెప్పారని, ఈ ప్రేమతో జీవితం ధైన్యం అయ్యిందన్నారు. బిజెపి గెలిచే 400 స్థానాల్లో మల్కాజిగిరి కూడా ఒకటి ఉండబోతుందని, ప్రజల భాగస్వామ్యంతోనే మల్కాజిగిరి మోడీ రోడ్ షో విజయవంతమైందన్నారు.



కిలోమీటర్ల మేర రోడ్డుకి ఇరువైపుల నిలబడి స్వాగతం పలికారని, తెలంగాణ గడ్డ మీద ప్రజల సంఘీభావం మోడీ మదిలో చిరస్థాయిగా నిలచిపోయిందని పేర్కొన్నారు. కేవలం నార్త్ ఇండియాలోనే కాదు సౌత్ ఇండియాలో కూడా మోడీ ప్రభంజనం బలంగా ఉంది అని నిరూపించారు. ఈసారి మాకు పార్టీ జెండా సిద్ధాంతం సంబంధంలేదు మావోటు మోడీ, ఈటల రాజేందర్‌కే అని చెబుతున్నారని వెల్లడించారు. ప్రపంచదేశాలు కూడా మళ్ళీ మోడీ ప్రధాని అవుతారని నమ్ముతున్నారని, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన ప్రధాని మన నరేంద్ర మోడీనేని, ఆయన హయాంలో 12 కోట్ల మరుగుదొడ్డు నిర్మించారని తెలిపారు. బాంబుల మోతలు లేవు తెగిపడ్డ శరీరాలు లేవు దాడి చేస్తే సర్జికల్ స్ట్రైక్ చేసి బదులు తీర్చుకున్నారన్నారు. ప్రజలు డబ్బు, మద్యంకు పాతర వేసి, ధర్మాన్ని గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావు, ఆర్కే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ వెంకటేష్, గోలీమధుసుదన్ రెడ్డి, వీకే మహేష్, వేణుగోపాల్ రెడ్డి, ,కార్పొరేట్లు శ్రవణ్, సునీత, టీమ్ సాయి, భానుప్రకాష్, గిరివర్ధన్ రెడ్డి, శ్రీనివాస్, ప్రసన్న, వాసంశెట్టి శ్రీనివాస్, నరసింహ గౌడ్, వద్ది సుబ్బారావు, ప్రీతం రామకృష్ణ మడిపడిగే జగదీష్, గణేష్, లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి నీళ్లు రాయలసీమకు రావాలనేది నా సంకల్పం: చంద్రబాబు


అమరావతి: పేదల సంక్షేమం కోసం ఎన్‌టిఆర్ టిడిపిని ఏర్పాటు చేశారని టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తెలిపారు. పేదలకు రెండో రూపాయలకు కిలో బియ్యం ఇచ్చారని, సంపద సృష్టించి పేదలకు పంచడమే టిడిపి ధ్యేయమని, విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిందే టిడిపి అని, నదులు అనుసంధానం చేయాలని బాధ్యతగా తాము తీసుకున్నామని, పోలవరం ప్రాజెక్టును టిడిపి పాలనలో 72 శాతం పూర్తి చేశామని, గోదావరి నీళ్లు రాయలసీమకు రావాలనేది తన సంకల్పం అని స్పష్టం చేశారు. బనగానపల్లె ప్రజాగళం ప్రచార యాత్రలో టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మాట్లాడారు. పెట్టుబడులు పెద్ద ఎత్తున రావాలని ముందుకెళ్లామని, అనంతపురం జిల్లాకు కియా పరిశ్రమను తీసుకొచ్చామని, మూడు రాజధానులు చేశానని సైకో సిఎం జగన్ చెబుతున్నారని, కర్నూలు రాజధాని అయిందా? అని అడుగుతున్నానని, మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడటం సరికాదని చంద్రబాబు హితువు పలికారు. మూడు రాజధానులు అని అసలు రాజధానే లేకుండా చేశారని ధ్వజమెత్తారు. రాజధాని



అనే చిరునామా లేకుండా చేసిన వ్యక్తి జగన్ అని చంద్రబాబు మండిపడ్డారు. పేదవాళ్లకు అండగా ఉంటానని, ప్రజల కోసమే పని చేస్తానని వివరణ ఇచ్చారు. పేదరికం లేని రాష్ట్రం తయారు చేసే వరకు అండగా ఉంటానని పేర్కొన్నారు. ప్రపంచంలోనే తెలుగు జాతికి గుర్తింపు రావాలనేది తన కోరిక అని స్పష్టం చేశారు.

# మండుతున్న ఎండలు.. 40 డిగ్రీలు దాటుతున్న ఉష్ణోగ్రతలు

హైదరాబాద్: తెలంగాణ వ్యాప్తంగా ఎండలు మండిపోతున్నాయి. సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. నేడు (శుక్రవారం) ఆదిలాబాద్‌లో 43.3 డిగ్రీలు, నల్గొండ జిల్లా నాంపల్లిలో 43 డిగ్రీలు, గద్వాలలో 42.8 డిగ్రీలు, కుమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దనోరాలో 42.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదైనట్లు రాష్ట్ర అభివృద్ధి ప్రణాళికా సంఘం తెలిపింది. రాష్ట్రంలో ఏప్రిల్ 1, 2 తేదీల్లో వడగాలులు వీస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఒకటోతేదీన కుమురంభీం ఆసిఫాబాద్, ఆదిలాబాద్, ఖమ్మం, మంచిర్యాల, కరీంనగర్, భద్రాద్రి కొత్తగూడెం, నిర్మల్, నిజామాబాద్, నల్గొండ, సూర్యాపేట, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశముందని తెలిపింది.




## సిరిసిల్లా నేత కార్మికులను ఆదుకోండి..

# రేవంత్ కు బండి లేఖ

కరీంనగర్ : సిరిసిల్ల నేత కార్మికుల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఆర్డర్లు ఇచ్చి సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు..ఈ మేరకు ఆయన ఒక లేఖ రాశారు., విద్యుత్ సబ్సిడీలను కొనసాగించాలని లేఖలో కోరారు. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమలో నెలకొన్న సంక్షోభం వల్ల గత 4 నెలలుగా యజమానులు, నేత కార్మికులు ఉపాధి కోల్పోయి ఆర్థికంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి రావాల్సిన పాత బకాయిలు 270 కోట్ల రూపాయలు ఇంతవరకు చెల్లించలేదని.. వాటిని చెల్లించాలని ఆయన లేఖలో కోరారు. కొత్త ఆర్డర్లు ఇవ్వడం లేదని.. ఫలితంగా వస్త్ర పరిశ్రమపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఆధారపడి పని చేస్తున్న దాదాపు 20 వేల మంది పవర్ లూమ్, అనుబంధ రంగాల కార్మికులు పనుల్లేక పస్తులుంటున్నారని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

''అప్పులు చేనన్రా ఆర్థికంగా అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ బకాయిలు చెల్లించాలని, కొత్త ఆర్డర్లతో వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని గత 27 రోజులుగా



చేనేత కార్మికులు సమ్మె చేస్తున్నారు. కానీ ప్రభుత్వం నుండి ఇంతవరకు కనీస స్పందన లేకపోవడం బాధాకరం.'' బండి సంజయ్ లేఖలో పేర్కొన్నారు.

గత ప్రభుత్వం బతుకమ్మ చీరలు ప్రవేశపెట్టి ఖచ్చితంగా బతుకమ్మ చీరలను నేయాలంటూ ఆసాములను, యజమానులపై ఒత్తిడి చేసి పాత వ్యాపారాలను బంద్ చేయించిందన్నారు. ఆ తరువాత మాస్టర్ వీవర్స్ పేరుతో పెద్ద యజమానులకు బతుకమ్మ చీరల ఉత్పత్తి ఆర్డర్లు ఇచ్చి చిన్న యజమానులను, ఆసాములుగా కూలీలుగా మార్చిందన్నారు.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com